

ధర్మించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సీఎం చంద్రబాబును కలిసిన మందకృష్ణ మాదిగ

అమరావతి,నవంబర్ 5 (వార్తాప్రభ) : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ భేటీ అయ్యారు. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన మందకృష్ణ పలు అంశాలపై సీఎంకు వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుతో పాటు వివిధ అంశాలపై సీఎంతో చర్చించారు. మందకృష్ణ తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలపై సీఎం సానుకూలంగా స్పందించారు.

సంపుటి : 23 | సంచిక : 220 | ది. 6-11-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

అగ్ర కులాలకు నిమ్న కులాల వారు కనిపించరు..

రాహుల్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,నవంబర్ 5 (వార్తాప్రభ) : తెలంగాణలో కులగణనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతు ందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో కులగణ నకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేని ఈ కులవ్యవస్థ ఇండియాలోనే ఉందని రాహుల్ మండిపడ్డారు. కుల వివక్షత వల్ల ఎంత ఇబ్బంది ఉంటుందో అర్థం చేసుకోగలనని చెప్పారు. దేశం ఆర్థికంగా ఎదగాలంటే దాన్ని నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మేధావులు, ప్రొఫెసర్లు కులగణనపై మాట్లాడి సూచనలు చేశారు. ప్రొఫెసర్లు చెప్పిన విషయాలను రాహుల్ గాంధీ స్వయంగా నోట్ చేసుకున్నారు.

సరస్వతి పవర్ కోసం దళితుల భూములు లాక్కున్నారు

- ప్రజలను భయపెట్టి తీసుకున్న ఆస్తిని కుటుంబ ఆస్తిలా గొడవలాడుకుంటున్నారు
- చుక్కల భూములు, అసైన్డ్ భూములపై సమగ్ర నివేదిక కోరుతాం
- లేని కంపెనీ కోసం 196 కోట్ల లీటర్ల నీటిని కేటాయించుకున్నారు
- అటవీ భూముల రికార్డులు మార్చారు
- పెట్రోల్,బాంబులు వేసి రైతుల్ని భయభ్రాంతులకు గురి చేసి భూములు తీసుకున్నారు
- భూసేకరణపై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నాం
- పల్నాడు జిల్లా, మాచవరం మండలం, వేమవరం గ్రామంలోని సరస్వతి పవర్ భూములను స్వయంగా పరిశీలించి, మీడియాతో మాట్లాడిన పవన్ కళ్యాణ్

నరసరావుపేట,నవంబర్ 5 (వార్తాప్రభ) : 'రైతులను భయపెట్టి, వారి పొలాలపై పెట్రోలు బాంబులు వేసి లాక్కున్న భూములు.. కుటుంబ ఆస్తి అయినట్లు మాజీ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు గొడవలు పడుతున్నారు. భవిష్యత్తు బాగుంటుందని, తమ కుటుంబ సభ్యులకు ఉపాధి దొరుకుతుందనే ఆశతో సరస్వతి పవర్ కు భూములు ఇచ్చిన రైతుల ఆశ తీరలేదు. పెడతామని చెప్పిన పరిశ్రమ రాలేదు... రైతుల ఆకాంక్ష గాలిలో కలిసిపోయింది'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే సరస్వతి పవర్ భూముల సేకరణకు బీజం పడిందని, కేప్టివ్ పవర్ పేరుతో అనుమతులు రావనే కారణంతో సిమెంటు కంపెనీగా మార్చి, వేలాది మందికి ఉపాధి కల్పిస్తామని ఇక్కడ భూములను తీసుకున్నారన్నారు. భూముల్లో సుమారు 400 ఎకరాలకు పైగా అటవీ భూములను రెవెన్యూ రికార్డులు మార్చినట్లు ప్రాథమిక సమాచారం ఉందని, దీనిపై జిల్లా కలెక్టరు సమగ్ర నివేదిక అందించేలా ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. పల్నాడు జిల్లా, మాచవరం, దాచేపల్లి మండలాల పరిధిలోనూ, వేమవరంలో ఉన్న సరస్వతి పవర్ భూములను మంగళవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. కాన్వాయ్ నుంచి కిందికి దిగేందుకు కూడా అవకాశం లేనంత జనసందోహం తరలిరావడంతో పవన్ కళ్యాణ్ కాన్వాయ్ కారు పైకి ఎక్కి భూములను పరిశీలించారు. అంతకు ముందు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుతో ఇక్కడి భూముల వివరాలపై చర్చించారు. భూముల పరిశీలన తరవాత కాన్వాయ్ వాహనం నుంచే మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సరస్వతి పవర్ కంపెనీలో వైఎస్ కుటుంబానికి 86 శాతం వాటా ఉంది. ఇది వారి కుటుంబ కంపెనీ. ఇక్కడ పరిశ్రమ నెలకొల్పుతామని, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి రైతుల వద్ద భారీగా భూములు తక్కువ ధరకే తీసుకున్నారు. ఇవ్వని వారిని బెదిరించి, పెట్రోలు బాంబులు వేసి మరీ భూములు లాక్కున్నారు. స్పీకర్ గా చేసిన దివంగత డా.కోడెల శివప్రసాద్ ని అసెంబ్లీ ఫర్నిచర్ విషయంలో వైసీపీ నాయకులు రాద్ధాంతం చేశారు. దీనిపై కోడెల శివప్రసాద్ అప్పట్లోనే ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ రాసి.. తీసుకెళ్లిన ఫర్నిచర్ కు తగిన డబ్బు తిరిగి చెల్లిస్తామని చెప్పినా వినకుండా, వైసీపీ నాయకులు రకరకాల మాటలతో వేధించారు. ఆయన ఆత్మహత్యకు కారణవ-ుయ్యారు. మాజీ ముఖ్యమంత్రి రైతుల వద్ద నుంచి ఇంత భారీ స్థాయిలో భూములు తీసేసుకున్నారు. పరిశ్రమ కూడా పెట్టలేదు. ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలి.

చుక్కల భూములు.. అసైన్డ్ భూములున్నాయి... సరస్వతి పవర్ కోసం తీసుకున్న భూముల్లో వేమవరంలో 710.06 ఎకరాలు, చెన్నాయపాలెంలో 273 ఎకరాలు, పిన్నెల్లి గ్రామంలో 93.79 ఎకరాలు, తంగెడ గ్రామంలో 107.36 ఎకరాలతో సహా మొత్తంగా రైతుల వద్ద నుంచి 1184 ఎకరాలు తీసుకున్నారు. పట్టా భూమి 1043.75 ఎకరాలు ఉంటే, చుక్కల భూమి 75 ఎకరాలు ఉంది. సరస్వతి పవర్ గొడవ బయటకు వచ్చినపుడు, ఈ భూముల్లో ఏమైనా నిబంధనల అతిక్రమణ జరిగిందా అని జిల్లా రెవెన్యూ అధికారులను నివేదిక కోరాం. వారిచ్చిన నివేదిక ప్రకారం 24 ఎకరాలు అసైన్డ్ భూములున్నట్లు తేలింది. ఎస్సీ వర్గాల్లో భూమి లేని నిరుపేదలకు సాగు కోసం ఇచ్చే అసైన్డ్ ల్యాండులను కూడా లాక్కున్నారు. ప్రతిసారీ క్లాస్ వార్ అని చెప్పే నాయకుడు దళితుల కడుపుకొట్టి వారి నుంచి భూములు లాక్కున్నట్లు తేలింది. ఇదేనా గత ముఖ్యమంత్రి చెప్పిన క్లాస్ వార్.ప్రజల వద్ద నుంచి చాలా వరకు బలవంతంగా, భయపెట్టి భూములు లాక్కున్నారు. ఖాళీ భూముల్లో పంటలు వేసుకున్న రైతులను సైతం పెట్రోలు బాంబులు వేసి భయపెట్టారు. ఫాక్షన్, రౌడీ మూకలతో ఈ ప్రాంతంలో విధ్వంసానికి దిగారు. ఇలా తీసుకొన్న ఈ ఆస్తిని కుటుంబ ఆస్తి అని గొడవలు పడుతున్నారు. ఇది ప్రజల ఆస్తి.

భయపెట్టి తీసుకున్నారు... ఇక్కడి ప్రజలెవరు భూములను ఇష్టంగా ఇవ్వలేదు. భయపెట్టి బలవంతంగా తీసుకున్నారు. పరిశ్రమ వస్తుందని మాయ మాటలు చెప్పారు. ఇలా భయపెట్టి తీసుకున్న భూములే అధికంగా కనిపిస్తున్నాయి. ఇలాంటి వారిని వదిలేస్తే మరింత పెట్రేగిపోతారు. నేను ప్రజలకు అండగా నిలవడటానికి, వారికి భరోసా ఇవ్వడానికి వచ్చాను. తీసుకున్న భూమి కాకుండా మరో 350 ఎకరాలను కలుపుకొన్నారు. వారు చెప్పిన ఫాక్టరీ రాలేదు. యువతకు ఉపాధి దొరకలేదు. మొత్తం భూముల్లో వాగులు, వంకలు ఉన్నాయి. 400 ఎకరాల వరకు ఉన్న అటవీ భూమిని రికార్డులు మార్చి తీసుకున్నారని రైతులు తెలిపారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారులను ఆదేశిస్తున్నాను. అసలు భూములు పరిస్థితి... తర్వాత మారిన రికార్డులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టరును కోరుతున్నాను. సిమెంటు ఫాక్టరీకు అవసరం అయ్యే ముడిసరకు ఈ భూముల్లో లభ్యం అయింది. ఇక్కడ లభించే సున్నపురాయిని 110 నుంచి 115 డిగ్రీల సెంటీగ్రేడ్ వద్ద వేడి చేస్తే కాంక్లీర్ ఉత్పత్తి అవుతుంది. దానికి జిప్సం కలిపితే సిమెంటు ఉత్పత్తి సులభం అవుతుంది. దీనిలో అత్యంత విలువైన సున్నపురాయి ఉండటంతోనే భూముల విలువ అమాంతం పెరిగింది. దీంతో వివాదాలు మొదలయ్యాయి. 2009వ సంవత్సరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సమయంలో ఈ భూముల్లో సున్నపురాయి లీజును 30 ఏళ్లకు తీసుకున్నారు. మళ్లీ వైసీపీ నాయకుడు 2019 లో ముఖ్యమంత్రి అవగానే ఆ లీజును 50 ఏళ్లకు పెంచుకున్నారు. కేప్టివ్ పవర్ గా సరస్వతి నమోదు అయినా, అలా దరఖాస్తులు చేస్తే అనుమతులు రావనే కారణంతో సరస్వతి సిమెంటును నెలకొల్పారు. దీనికి పర్యావరణ అనుమతులు లేవని అధికారులు చెబుతున్నారు. ఇక నిర్మించని కంపెనీ కోసం ఏకంగా కృష్ణానది నుంచి 196 కోట్ల లీటర్ల నీటిని తీసుకునేందుకు అనుమతి పొందారు. దీనిపై ఉపేక్షించేది లేదు. క్యాబినెట్ లో ఈ అంశం గురించి మాట్లాడుతాను. భూములు తీసుకోవడం దగ్గర నుంచి నీటి కేటాయింపులు, లీజుల పునరుద్ధరణ వరకు ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరిపించి, తదుపరి చర్యలు తీసుకుంటాం. పోలీసులు కూడా మెతకతనం వీడి, సరస్వతి భూముల్లో ఇబ్బందులు పడుతున్న రైతులకు అండగా నిలవాలి. వారిపై రౌడీ మూకలు, అసాంఘిక శక్తులు బల ప్రయోగం చేస్తే దాన్ని నిరోధించాలి. నేను ప్రజల కోసం బలంగా నిలబడాలని బలంగా అనుకున్నాను. వైసీపీ మద్దతుదారులు ట్రోలింగ్ లు, విమర్శలు నన్ను ఏమీ చేయలేవు. నా పని నేను స్వచ్ఛంగా చేస్తూ ముందుకు వెళ్తాను" అన్నారు. పవన్ కళ్యాణ్ వెంట గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, పల్నాడు కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా, పకడ్బందీగా మెగా డిఎస్సీకి ఏర్పాట్లు చేయండి

- ఈనెల 11న ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం
- ప్రైవేటు సంస్థలకు దీటుగా ప్రభుత్వ కాలేజిలను తీర్చిదిద్దండి
- పాఠశాల, ఇంటర్మీడియట్ విద్య అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

అమరావతి,నవంబర్ 5 (వార్తాప్రభ) : రాష్ట్రంలో టెట్ -2024 విజయ వంతంగా పూర్తయిన నేపథ్యంలో మెగా డిఎస్సీని పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ పై మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మెగా డిఎస్సీ నిర్వహణ విధివిధానాలపై సమావేశంలో చర్చించారు. సాధ్యమైనంత ఎక్కువమంది అభ్యర్థులకు అవకాశం కల్పించాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు ఈనెల 11వతేదీన నిర్వహించే కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. పాఠశాలల్లో విద్యాప్రమాణాల మె-రుగుపర్చే చర్యల్లో భాగంగా తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ డిసెంబర్ మొదటివారంలో మెగా పిటిఎం నిర్వహించాలని మంత్రి లోకేష్ సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు పూర్తిచేయాలని అన్నారు. రాష్ట్రంలో పాఠశాల విద్యార్థులకు అపార్ ఐడి కార్యక్రమం ఇప్పటివరకు 57.48శాతం పూర్తయిందని అధికారులు తెలుపగా, సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియ పూర్తిచేయాలని చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ రిపోర్టు కార్డులు అందజేయాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ ర్యాంకింగ్స్ పై దృష్టి సారించాలని అన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని, ఇందులో భాగంగా అటెండెన్స్ మెరుగుదలకు చర్య తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో కనీస మౌలిక సదుపా యాలైన టాయ్ లెట్స్, వాటర్, బెంచీలు, లీక్ ప్రూఫ్స్ భవనాలు, పెయింటింగ్స్ వంటివాటిపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రం మొత్తాన్ని నాలుగుజోన్లుగా విభజించి వి ద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూలో మార్పులు చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. వచ్చే ఏడాదికల్లా మండలానికో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో పాస్ పర్సంటేజి మెరుగుదలపై దృష్టి సారించాలని అన్నారు. ఇందుకోసం అవసరమైతే వెనుకబడిన విద్యార్థులకు బ్రిడ్జి కోర్సులు నిర్వహించాలని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల ప్రశ్నాపత్రాలను ఎఐ ద్వారా ఎవాల్యుయేషన్ చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, స్కూల్ ఎడ్యుకేషన్ డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ నెల 6వ తేదీతో ముగియనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు గడువు

విజయవాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) : కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియకు ఈ నెల 6వ తేదీతో గడువు ముగియనుందని.. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు నమోదు చేసుకోని పట్టభద్రులు వెంటనే ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటనలో సూచించారు. గతంలో ఓటు ఉన్నవారు కూడా ఈసారి నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలంటే మళ్లీ కొత్తగా నమోదు చేసుకోవాల్సిందేనన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఫారం-18 ద్వారా ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు.

బాపట్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తాం

- జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి

బాపట్ల,నవంబర్ 5 (వార్తాప్రభ) : బాపట్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జి మంత్రి గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి పార్థసారథి మంగళవారం జిల్లాకు తొలిసారిగా రావడంతో ఘన స్వాగతం లభించింది. పీవీపాలెం యాజలి వద్ద గుంతల రహిత కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి పార్థసారథి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి భూమి పూజ చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి తేనీరు తాగుతూ వారి సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్యం పనిముట్ల వివరాలపై ఆరా తీశారు. వేతనాల చెల్లింపులు, వారి కుటుంబ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల జిల్లాలోని 2,200 మంది పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు, ప్రాథమిక వైద్య కిట్లు ఇవ్వడానికి రూ.46 లక్షలు నిధులు అవసరమని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి పార్థసారథి కలెక్టర్ తో మాట్లాడి తక్షణమే జిల్లా మినరల్ ఫండ్ నుంచి నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు జిల్లా ఇన్చార్జి మంత్రిని ఘనంగా సత్కరించారు. జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని జిల్లా ఇన్చార్జి మంత్రి పార్థసారథి తెలిపారు. జిల్లా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు. ప్రజా ప్రతినిదులందరితో కలిసి పనిచేస్తామన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన భూముల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు అలాగే పర్యాటకానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సుఖమైన ప్రయాణం కొరకు గుంతల రహిత కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.826 కోట్ల నిధులు కేటాయించిందన్నారు. నెల రోజుల్లో ప్రయాణికులకు ఇబ్బంది లేని రోడ్లను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా దీపం పథకం-2 ని ప్రారంభించామని, ఒకదాని వెంట మరొకటి హామీలన్నీ అమలు చేస్తామన్నారు. బాపట్ల జిల్లాలో వ్యవసాయం, ఆక్వా రంగాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పర్యాటక ప్రాంతమైన బాపట్ల జిల్లాలో విస్తారమైన అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు మరింతగా లభిస్తాయన్నారు. రహదారులపై సుఖ ప్రయాణం కొరకు ప్రభుత్వం గుంతలు పూడ్చే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలో రూ.3.24 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు. యాజలీ ఖాజీపాలెం రహదారిని రూ.39 లక్షల నిధులతో మరమ్మతులు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య, ఆర్ అండ్ బి ఈఇ గీతారాణి, డిపిఓ ప్రభాకర్, ఆర్డీవో పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన కుప్పం మున్సిపల్ చైర్మన్ సుధీర్

- పదవులకు రాజీనామా చేసి టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించిన సుధీర్

అమరావతి,నవంబర్ 5 (వార్తాప్రభ) : కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి సమక్షంలో సుధీర్ టీడీపీ కండువా కప్పుకున్నారు. పార్టీ కండువా కప్పి సుధీర్ ను చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీకి, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేసిన అనంతరం సుధీర్ టీడీపీలో చేరారు. చంద్రబాబుతోనే కుప్పం సమగ్ర అభివృద్ధి సాధ్యమని తామంతా నమ్ముతున్నామని సుధీర్ అన్నారు. సీఎం చంద్రబాబుతో కలిసి నడిచేందుకే అన్ని పదవులకు రాజీనామా చేశానని సుధీర్ తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ ఎల్.వో.సి అందజేసిన ఎంపి కేశినేని శివనాథ్

విజయవాడ పశ్చిమ,నవంబర్ 5 (వార్తాప్రభ) : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 52వ డివిజన్ మల్లిఖార్జున పేట బ్రాహ్మణ వీధి కి చెందిన గుర్రం నరేంద్ర కి బైక్ యాక్సిడెంట్ కారణంగా కాలర్ బోన్ ఆపరేషన్ , బ్రెయిన్ సర్జరీ నిమత్తం తక్షణ ఆర్థిక సాయంకై సీఎంఆర్ఎఫ్ కింద లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.వో.సి) కి ఎంపి కేశినేని శివనాథ్ సాయంతో ఆర్జీ పెట్టుకున్నారు...మంజూరైన రూ.1 లక్ష ఎనభై వేల రూపాయల ఎల్.వో.సి ని మంగళవారం బాధితుడి తండ్రి నాగేశ్వరరావు, పిన్ని భవానీకి ఎంపి కేశినేని శివనాథ్ అందజేశారు. బాధితుడి కుటుంబ సభ్యులు ఎంపి కేశినేని శివనాథ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళను కలిసిన మాజీ కార్పొరేటర్లు

విజయవాడ పశ్చిమ,నవంబర్ 5 (వార్తాప్రభ) : ఏపీ ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణరావుని ఎన్టీఆర్ జిల్లా టిడిపి మీడియా కోఆర్డినేటర్ ఏదుపాటి రామయ్య మాజీ కార్పొరేటర్ పత్తి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం నందమూరి తారక రామారావు ఆర్టీసీ ప్రాంగణంలో వారి కార్యాలయంలో మర్యాదపూర్వక కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ ఓటర్ నమోదు వివరాలను , ,టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమ వివరాలను వివరించారు. అనంతరం శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కార్మిక పరిషత్ నాయకులు శేషగిరిరావు , వెంకటేశ్వర్లు కాకొల్లు సురేష్ , భాను శ్రీరామ్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వార్తాప్రభ - పంచాంగం

6-11-2024 బుధవారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : పంచమి 00:41 వరకు
నక్షత్రం : మూల 11:00 వరకు
వర్జ్యం : 09:19 నుండి 11:00 వరకు
దుర్ముహూర్తం : 11:24 నుండి 12.09 వరకు
రాహుకాలం : 12.00 నుండి 01:25 వరకు
మంచి సమయం : ఏమి లేదు
సూర్యోదయం : 6:16 కి
సూర్యాస్తమయం : 5:43 కి

స్కిల్ సెన్సెస్ సర్వే పై గ్రామ సచివాలయం సిబ్బందికి శిక్షణ

జి.కొండూరు,నవంబర్ 5 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న స్కిల్ సెన్సెస్ సర్వే కి సంబందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కమ్యూనిటీ హాలులో మంగళవారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, 16 గ్రామ సచివాలయా ల్లో పనిచేస్తున్న సిబ్బందికి శిక్షణ ఇచ్చా రు.ఈ శిక్షణా కార్యక్ర మానికి మండల పరిషత్ అధ్యక్షులు వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రామకృష్ణ నాయక్ ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రతినిధి రవితేజ పాల్గొన్నారు.

కార్యకర్తకు అండగా టిడిపి సభ్యత్వం

● టిడిపి నేత గోపు సత్యనారాయణ

మచిలీపట్నం, నవంబర్ 5 (వార్తాప్రభ) : మచిలీపట్నం మండలం పరిధి కానూరు పంచాయితీలో టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రియ గత తొమ్మిది రోజుల నుండి కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం కూడా జరిగింది. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జి లంకె శేషగిరి రావు,యూనిట్ ఇంచార్జి మీనావల్లి నాగేశ్వర రావు లు మాట్లాడుతూ గతంలో 2 లక్షలు ఉన్న భీమా ని ప్రస్తుతం 5లక్షలు చేయడం చాలా అభినందనీయం అని వారు కొని యాడారు .మరణం జరిగిన వెంటనే 10 వేలు మట్టికార్చుల నిమిత్తం వెంటనే అందజేస్తాం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రుసుము ఒక రూపాయి నుంచి ఆరంభమై నేడు 100 రూపాయలకు చేరిందని వారు తెలిపారు. టీడీపీ మెంబర్ షిప్ తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం, గుర్తింపుగా మారిందన్నారు. ఈ కార్యక్రమం లో బొమ్మిడి ఏడుకొండలు , పీత రాము మోపిదేవి కృష్ణ ,దివి మహేష్ ,చిటికినేటి అయ్యప్ప ,బొలిశెట్టి నాని , గోపు వెంకటరమణ ,వంక కాశీ,కొక్కిలిగడ్డ ప్రభుదాస్ ,వీర చిన్న ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

● 10 లక్షల కోట్లు జగన్ ఖజానాను ఖాళీ చేశాడు ● నెలలో మూడుసార్లు సమన్వయ కమిటీ సమావేశం ● మంత్రి నారాయణ

కాకినాడ, నవంబర్ 5 (వార్తాప్రభ) : రాష్ట్ర అభివృద్ధికి ఎటువంటి ప్రణాళిక లేకుండా అప్పటి సీఎం జగన్ 10 లక్షల కోట్ల రూపాయలను అప్పు చేసి దానిని దుర్వినియోగం చేశాడని రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఇంచార్జీ మంత్రి మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. అన్ని వ్యవస్థలకు చెందిన నిధులను దుర్వినియోగ పరిచి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడంటూ అప్పటి సీఎం జగన్ పైన విమర్శలు చేశారు. కూటమి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి నారాయణ సూచించారు. కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో మంగళ వారం నారాయణ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ఇంతకు ముందు ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించామన్నారు. మూడు పార్టీల అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను బలపరచి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ఖజానా గత సీఎం జగన్ ఖాళీ చేయడమే కాకుండా విచ్చలవిడిగా అప్పులు చేసి దేనికి ఖర్చు పెట్టారో లెక్కలు లేవన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని శాఖలను నిర్వీర్యం చేసిందన్నారు. ఎంతో అనుభవం ఉన్న చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దీనికి కొంత సమయం పడుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి కల్పన కొరకు మరిన్ని పరిశ్రమలు రాష్ట్రానికి రానున్నాయన్నారు.గత ఐదేళ్లుగా అమరావతిని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. అమరావతి రాజధానిగా ప్రపంచ స్థాయిలో నిలిపేందుకు చర్యలు చేపట్టామన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా నారాయణ మొదటిసారి కాకినాడ వచ్చిన నారాయణకు కూటమి పార్టీల నేతలు ఘన స్వాగతం పలికారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి మూడు పార్టీల నాయకులతో కలిసి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నిమ్మకాయల చిన రాజప్ప, పంతం నానాజీ, వరుపుల సత్య ప్రభ, ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్, కూటమి నేతలు తుమ్మల బాబు, వాసిరెడ్డి ఏసుదాసు, బోళ్ల కృష్ణ మోహన్, పార్టీ నేతలు వున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలతో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. జిల్లాలో పార్టీల పరిస్థితి, కూటమి నేతల మధ్య సమన్వయం, ఎమ్మెల్సీ ఎన్నికలపై సమావేశంలో చర్చించారు. జిల్లాలో ఎన్నికల కోడ్ ఉండటంతో అధికారిక కార్యక్రమాలు కాకుండా కేవలం పార్టీ కార్యక్రమాలకే తన పర్యటనను మంత్రి పొంగూరు నారాయణ పరిమితం చేసుకున్నారు.

మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగి చేస్తే చట్ట ప్రకారం చర్యలు

నూజివీడు,నవంబర్ 5 (వార్తాప్రభ) : నూజివీడు డిఎస్పి కె.వి.వి.ఎన్.వి ప్రసాద్ యొక్క ఆదేశాలపై ది 04/05.11.2024 వ తేది నాడు నూజివీడు ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాసరావు, ఎస్ఐ జ్యోతి బసు మరియు వారి యొక్క సిబ్బందితో నూజివీడు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ తిరుగు చుండగా బహిరంగ ప్రదేశంలో 18 మంది మద్యం సేవించిచుచుండాగా వారిని అదుపులోనికి తీసుకొని వారిపై నూజివీడు టౌన్ పోలీస్ స్టేషన్లో కేసును నమోదు పరిచినారు. ఈ సందర్భంగా నూజివీడు టౌన్ ఇన్స్పెక్టర్ సత్య శ్రీనివాసరావు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి ఉన్న వారి యొక్క వివరాలను గురించి డయల్ 112 కు గాని లేదా ఇన్స్పెక్టర్ యొక్క ఫోన్ నెంబర్ 89779 17599 సమాచారం తెలియజేసిన వెంటనే చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తెలియచేసినారు

ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఆగిరిపల్లి ఎస్ఐ శుభశేఖర్

నూజివీడు,నవంబర్ 5 (వార్తాప్రభ) : నూజివీడు డిఎస్పి ప్రసాద్ యొక్క ఆదేశాలపై నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ యొక్క ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ లతో సమావేశమును ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో ప్రయాణ సాధనాలలో ఎక్కువగా ఉపయోగించేది ఆటోలే అని మండల హెడ్ క్వార్టర్ నాకు వివిధ గ్రామాల నుంచి ప్రయాణ సాధనాలుగా ఉపయోగిస్తున్న ఆటోలు డ్రైవర్లు ప్రయాణికులను పరిమితికి మించి అనుమతించరాదని ఆటోలను నడిపే సమయంలో వేగం లేకుండా సురక్షితముగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చాలని ఆటోలలో ప్రయాణికులు ఏదైనా వస్తువు మర్చిపోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి అందజేయాలని వాటిని చేర్చుతామని మహిళలు ఆటలలో ప్రయాణించే సమయాలలో ఎటువంటి ఆకతాయిలు వేధింపులకు గురికాకుండగా ఆటోడ్రైవర్లు మహిళలు మీ కుటుంబ సభ్యులకు భావించి వారికి రక్షణ కల్పించాలని ఆటోలలో నిశ్శబ్ద వస్తువులను తరలించరాదని అలా తరలించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఏదైనా అనుమానాస్పద వ్యక్తుల యొక్క కదలికల గాని అనుమానాస్పద వ్యక్తులు యొక్క వివరాలను డయల్ 112 కు గాని ఆగిరిపల్లి ఎస్ఐ ఫోన్ నెంబర్ 94407 96444 సమాచారం అందించవలసిందిగా ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఆగిరిపల్లి ఎస్ఐ శుభశేఖర్

గన్నవరంలో యథేచ్ఛగా జూదాలు!

● రాత్రి, పగలు సాగుతున్నా కన్నెత్తి చూడని పోలీసులు

గన్నవరం,నవంబర్ 5 (వార్తాప్రభ) : గన్నవరం మండల పరిధి గ్రామాల్లో పేకాట, కోడిపందేలు జోరుగా సాగుతూ సంక్రాంతి పండుగను తలపిస్తున్నాయి. గ్రామాల్లో రాత్రి పగలు తేడాలేకుండా జూదం, కోడి పందేలు నిర్వహిస్తున్నారు. పేకాట శిబిరాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీసులకు ముడుపులు ముట్ట చెబుతున్నామని ఆటగాళ్ల వద్ద నుంచి కొంత వసూలు చేస్తున్నట్టు సమాచారం. పలు చోట్ల పేకాట ఆడిస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నట్టు తెలుస్తుంది. పేకాట శిబిరం నిర్వహిస్తూ పోలీసులకు పెద్ద మొత్తంలో మామూళ్లు అప్పజెపుతున్నట్టు గ్రామాలలో ప్రజలు అంటున్నారు. గత ప్రభుత్వంలో కొన్ని గ్రామాలకే పరిమితమైన పేకాట, కోడిపందేలు.. ప్రభుత్వం మారిన తరువాత మరికొన్ని గ్రామాలకు పాకి జోరుగా కొనసాగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. పోలీసు అధికారుల బదిలీల తర్వాత కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుండటం శిబిరాల నిర్వాహకులకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్న వాదనలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు జూదాలపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుకుంటున్నారు..

ఆశా వర్కర్లను వేధిస్తున్న ఏఎన్ఎం పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

నందిగామ,నవంబర్ 5 (వార్తాప్రభ) : ఆశా వర్కర్ల ను వేధిస్తున్న ఏఎన్ఎం పై చర్యలు తీసుకోవాలని ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ కమల డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని లింగాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ లింగాలపడు పీహెచ్సీ పరిధిలో అంబర్పేట వెల్నెడ్ సెంటర్ లో వనజ,నాగమణి అనే ఆశ వర్కర్లు గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు.వారిని ఆంబారుపేట ఏఎన్ఎం ఎస్ విజయ కుమారి వేధిస్తున్నారని కమల ఆరోపించారు.ఈ సమస్యను అనేకమార్లు ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్,జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆమె తెలిపారు. సంబంధిత అధికారులు ఏఎన్ఎం దుశ్చర్యలపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కమల ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఏఎన్ఎం లకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని లేనిపక్షంలో నవంబర్ 18 వ తేదీన జిల్లా కలెక్టర్ల కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనట్టు కమల తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కటారపు గోపాల్ నాయకులు కర్రీ వెంకటేశ్వరరావు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వనజ,తిరుమల దేవి నాగమణి,కవిత తదితరులు పాల్గొన్నారు.

పుట్టలో పాలుపోసేందుకు బారులు తీరిన భక్తులు

మైలవరం,నవంబర్ 5 (వార్తాప్రభ) : నాగుల చవితి పండుగ ను పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం బొర్రగూడెం గ్రామం లో వేంచేసియున్న శ్రీ తిరుపతమ్మ గోపయ్య వార్ల దేవస్థానములో మంగళవారం ఆలయ ప్రాంగణములోని శ్రీనాగేంద్రస్వామి పుట్టకు భక్తులు పూజ లు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచే పుట్టలో పాలుపోసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు క్యూలైన్ల లో బారులు తీరారు.స్వామివారి పుట్టలో పాలు పోసి భక్తులు తమ మొక్కులు చెల్లించుకు న్నారు.మొక్కులు చెల్లించుకునేందుకు ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాదం ,మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలగుండా క్యూలైన్ల నిర్వహణను మైలవరం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ తగిన పోలీస్ బందోబస్తు ను ఏర్పాటు చేశారు.ఆలయ పూజారి జాజుల తిరుపతమ్మ ఆధ్వర్యములో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త అండ్ చైర్మన్ చెలికాని సత్య వర ప్రసాద్ మరియు ఆలయ కార్యనిర్వణాధికారి అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బాలల సంరక్షణ కేంద్రాల నమోదు తప్పనిసరి...

● బాలల సంరక్షణ పర్యవేక్షణ అధికారి టి. జ్యోతి.

విజయవాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) : జిల్లాలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని బాలల సంక్షేమ శాఖ అదనపు జిల్లా పర్యవేక్షణ అధికారి టి. జ్యోతి తెలిపారు. యన్ టి ఆర్ జిల్లాలో సంస్థలు, వ్యక్తులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాల రిజిస్ట్రేషన్ ప్రభుత్వ నిబంధనల మేరకు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆమె తెలిపారు. బాలల సంరక్షణ కేంద్రాలుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకున్న వారు నిర్దేశించబడిన దరఖాస్తులతోపాటు అన్ని కాపీలను జత చేసి ఈ నెల 11 తేదీ లోపుగా సంచాలకులు, బాలల సంక్షేమ, సంస్కరణ సేవలు, వీధి బాలల సంక్షేమ శాఖ విజయవాడ కార్యాలయానికి అందజేయాలన్నారు. దీనికి సంబంధించిన పూర్తి నోటిఫికేషన్, చిరునామా, అర్హతలు, జతపరచవలసిన డాక్యుమెంట్లు చెక్ లిస్టు ఇతర వివరాలను https://wdcw.ap.gov.in వెబ్సైట్ నుంచి పొందవచ్చునని తెలిపారు. దరఖాస్తులను స్పీడ్ పోస్టులేదా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మాత్రమే పంపాలన్నారు. ఇతర వివరాలు, సందేహాలకు అదనపు జిల్లా బాలల సంరక్షణ ప్రత్యేక అధికారి టి. జ్యోతి 77803 99779కు గాని, జిల్లా బాలల సంరక్షణ అదికారి రాజేశ్వరరావు 99480 57383 లను సంప్రదించాలని తెలిపారు.

విశాలాంధ్ర పుస్తకాల సంచార వాహనాన్ని టౌన్ సిఐ అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వై కిరణ్ కుమార్, సిపిఐ పార్టీ రాజాం నియోజకవర్గ కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, విశాలాంధ్ర రిపోర్టర్ రామారావు, ఆర్ జె ఎఫ్ అధ్యక్షులు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నా చిత్రం

-రాజాం,నవంబర్ 5 (వార్తాప్రభ) :

విద్యార్థులు నైపుణ్యత పెంచుకోవాలి - డాక్టర్ కె.అప్పారావు

మైలవరం,నవంబర్ 5 (వార్తాప్రభ) : కార్యశాలలతో విద్యార్థులు నైపుణ్యత పెంచుకో వాలని స్థానిక లకి రెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు పేర్కొన్నారు.గత రెండు రోజులుగా కళాశాలలో AI అండ్ ML డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "సైబర్ సెక్యూరిటీ మరియు ఎథికల్ హ్యాకింగ్" నందు కార్యశాలను(వర్క్ షాప్) నిర్వహించా రు.ఈ వర్కుషాపు లో రీసోర్స్ పర్సన్స్ గా శాండ్ స్పేస్ టెక్నాలజీస్ టెక్నికల్ టీం హాజరయ్యి విద్యార్థులకి ప్రాక్టికల్ గా సైబర్ సెక్యూరిటీ మరియు ఎథికల్ హ్యాకింగ్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో విభాగాధిపతి డాక్టర్.ఎస్.జయప్రద, కో ఆర్డినేటర్స్ వై.క్రాంతి కుమార్, ఎ.హరిత, అధ్యాపకులు మరియు AI అండ్ ML డిపార్ట్మెంట్ రెండవ సంవత్సర విద్యార్థులు హాజరు అయ్యారు.

టిడిఆర్ బాండ్ల కుంభకోణంపై విచారణ చేపట్టి దోషులను శిక్షించాలి

● మంత్రి నారాయణకు వినతిపత్రం అందజేసిన మల్లిపూడి వీరు తుమ్మల రమేష్

కాకినాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కాకినాడ నగరంలో జరిగిన టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని కాకినాడ నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లిపూడి వీరు,తుమ్మల రమేష్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పర్యటన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన మున్సిపల్ శాఖ మంత్రి కాకినాడ జిల్లా ఇన్చార్జి పొంగురు నారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు గత పాలకులు చేసిన అవినీతిపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లిపూడి వీరు తుమ్మల రమేష్ మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి టీడీఆర్ బాండ్ల రూపంలో కాకినాడ కార్పొరేషన్ నిధులను సుమారు రూ.500 కోట్లు దోచుకున్నాడని,సురేష్ నగర్ నందు మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన భూమిపై టీడీఆర్ బాండ్లు మంజూరు చేసి కోట్ల రూపాయలు దోచుకున్నాడని, అదే విధంగా దుమ్ములుపేట ప్రాంతం నందు ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ పేరుతో ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూమిపై సుమారు 251 కోట్ల రూపాయల టి.డి.ఆర్. బాండ్లు మంజూరు చేయించి కాకినాడ నగర ప్రజల కష్టార్జితాన్ని ద్వారంపూడి దోచుకున్నాడని అంతే కాకుండా ఇళ్ల స్థలాల భూ సేకరణ,ఫిల్లింగ్ పేరుతో ప్రభుత్వ సొమ్ములను కాజేసాడని, స్మార్ట్ సిటీ నిధులు కార్పొరేషన్ నిధులను ఇష్టానుసార రీతిలో దుర్వినియోగం చేసి దోచుకున్నారని వీటన్నిటిపై సమగ్ర విచారణ చేపట్టి దోషులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గదుల సాయిబాబా,ఒమ్మి బాలాజీ, దండుప్రోలు నాగబాబు,పంతాడి రాజు,మల్లాడి గంగాధరం, ఎమ్ డి ఆస్సర్,తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా, రేపల్లె నియోజకవర్గం లోని, నిజాంపట్నం గ్రామం నందు అఖిల భారత యాదవ మహాసభ గ్రామ క్లస్టర్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా అధ్యక్షుడు తాడి బోయిన లక్ష్మీప్రసాద్, రాష్ట్ర యువజన నాయకులు యర్రాకుల శ్రీనివాసరావు, గుంటూరు జోన్ ఉపాధ్యక్షులు చిమట నారాయణ స్వామి, బాపట్ల జిల్లా మహిళా నాయకులు మద్దిన రాధాదేవి, గ్రామ ప్రజలు హరిబాబు, శ్రీనివాసరావు, కాటమరాజు, గంగరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాచిత్రం

-బాపట్ల,నవంబర్ 5 (వార్తాప్రభ) :

చింతల విశ్వనాథ్ జన్మదినం సందర్భంగా పేద విద్యార్థికి 27,000 రూపాయలు అందజేత

హనుమాన్ జంక్షన్,నవంబర్ 5 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ లో వేంచేసి ఉన్న ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం వద్ద ప్రతి మంగళవారం 200 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తుంటారు. దానిలో భాగంగా ఈ రోజు బాపులపాడు మండలం కానుమోలు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చింతల వెంకట శివ అప్పారావు, రమాదేవి దంపతుల కుమారుడు విశ్వనాథ్ పుట్టినరోజు సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం చేశారు. అలాగే విశ్వనాథ్ పుట్టిన రోజు సందర్భంగా ఏలూరు శ్రీ చైతన్య కాలేజ్ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి గండి జీవన్ కిరణ్ ఫీజు నిమిత్తం 27,000 రూపాయలను హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. లక్ష్మీనరసింహ మూర్తి చేతుల మీదుగా కిరణ్ తండ్రి రాంబాబుకి అందజేశారు. ముందుగా దేవాలయ అర్చకులు పవన్ దాతలు చింతల వెంకట శివ అప్పారావు, రమాదేవి దంపతుల చేత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డి అప్పారావు, మర్రాపు జగదీశ్వరి, హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ నెరుసు భూషణం, ఏ. ఎస్.ఐ, పెద్దిరాజు, వేగిరెడ్డి బాలాజీ , వడ్డి త్రివేణి కుమార్, దన్నే దుర్గారావు, యాజ్ఞవరపు గణపతి, దేవాలయ ఇఓ కూచిపూడి శ్రీనివాస్ ఆలయ సిబ్బంది, కృష్ణవరపు సాంబశివరావు, అర్చకులు సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ జంక్షన్ అప్పనవీడు కు చెందిన మందలపు సులోచన పర్యవేక్షణలో ముముక్షు భజన సమాజం ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణము చేశారు.

లింగన్నకోడు పై వంతెన ప్రారంభించిన ఎంపీ బాలశౌరి

కోడూరు, నవంబర్ 5 (వార్తాప్రభ) : కోడూరు మండలం నరసింహాపురం గ్రామ సమీపంలో లింగన్నకోడు మీడియం డ్రైనేజీపై నూతనంగా నిర్మించిన వంతెనను మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి,మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్,స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సమయంలో ఇచ్చిన నిధులు రూ.18 లక్షల 40 వేలు, ఎంపీ వల్లభనేని బాలశౌరి ఇచ్చిన నిధులు రూ.25 లక్షలతో ఈ వంతెన నిర్మించారు. ఈసందర్భంగా రైతుల అవసరాల కోసం ఇచ్చిన హమ్మీలన్ని తప్పక నెరవేరుస్తాం అని హామీ ఇచ్చారు. స్థానిక కూటమి నాయకులు,అధికారులకు రైతులు పాల్గొన్నారు.

అవగాహనే ప్రథమ చికిత్స!!

- బీపీ, షుగర్ వ్యాధులపై ఆందోళన వద్దు
- ఆరోగ్యకరమైన జీవనశైలి వ్యాధి నివారణ మార్గం
- సింగరేణి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)అవగాహనే ప్రథమ చికిత్స అని సింగరేణి కార్మికులకు సూచించారు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ. ఈ మేరకు మంగళవారం జీడికే 2ఏ ఇంక్లైన్ గనిపై షుగర్, బిపి వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ కార్మికులకు పలు సూచనలను చేశారు. బీపీ, షుగర్ వ్యాధులపై ఆందోళన వద్దు అని, ఆరోగ్యకరమైన జీవనశైలి వ్యాధి నివారణ మార్గం అని తెలిపారు. తినే ఆహారం, జీవన విధానంలో మార్పులు, మానసిక ఒత్తిడి, ఉద్యోగంలో ఒత్తిడి షుగర్, బీపీకి ప్రధాన కారణాలని అన్నారు. పండ్లను ఎక్కువగా తీసుకోవడం మంచిదని, ప్రతి రోజు వాకింగ్ అలవాటు చేసుకోవడం ఎంతో మంచిదని తెలిపారు. అవగాహన సదస్సులో సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అధికారులు తిరుపతి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం హెడ్ పోస్ట్ ఆఫీస్ లో పెన్షన్ దారులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు జారీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 5 వార్తా ప్రభ (ప్రతినిధి) కొత్తగూడెం, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు జారీ చేసేందుకు తపాలాశాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం హెడ్ పోస్ట్ మాస్టర్ ఆర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఏటా పెన్షన్ దారులు ప్రభుత్వానికి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంటుందని, రూ.70/-నామమాత్రపు ఫీజుతో పోస్టాఫీసుల్లో సర్టిఫికెట్లు పొందే అవకాశముందని తెలిపారు. సర్టిఫికెట్ల జారీకి ప్రత్యేక క్యాంపులను కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 8న కొత్తగూడెం హెడ్ పోస్టాఫీస్ లో క్యాంపు ఉంటుందని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పెన్షన్ దారులు ఈపీ -95 పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలరని ఆయన కోరారు

విధిరాత కాటేసిన.... పలువురి తలరాతను మార్చేసిండు!!

- బ్రెయిన్ డెడ్ అయిన సేవా ఆలోచన చేసిన మెదడు
- అవయవాల దానం చేసిన "మృతుడు నితీష్"కు పలువురి సెల్యూట్

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)విధిరాత కాటేసిన.... పలువురి తలరాతను మార్చేసిన సంఘటన గురించి క్లుప్తంగా. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కుర్రాడు సాయి నితీష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులో చికిత్స పొందుతూ మరణించారు. బ్రెయిన్ డెడ్ అయి మరణించిన తాను తన విధిరాతను మార్చలేకపోయినా.... అవయవలోపంతో సమస్యలతో బాధపడుతున్న పలువురు తలరాతను మార్చే అవకాశ ప్రయత్నం చేశారు. తన అవయవాలను దానం చేసి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. బ్రెయిన్ డెడ్ అయిన సేవా ఆలోచన చేసిన మెదడుకి ఆసుపత్రి సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సేవకులు సెల్యూట్ చేశారు. తమ కొడుకు మరణించలేదని పలువురి శరీరాల్లో వివిధ అవయవాల రూపంలో కొలువై ఉన్నాడని కడుపు కోతను దిగమింగి కన్నీటి భావ ప్రకటన చేయడాన్ని స్థానికులు చూసి తల్లడిల్లిపోయారు.

లయన్స్ క్లబ్ అదనపు భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి రాజనర్సింహ

కూకట్ పల్లి,నవంబర్ 5(వార్తాప్రభ):కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ రాజుకాలనిలో లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, సైన్స్ మరియు టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం హాజరై లయన్స్ క్లబ్ అదనపు బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజానీకానికి లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,కొప్పిశెట్టి దినేష్ కుమార్, మద్దిరెడ్డి యుగంధర్ రెడ్డి, మధు గౌడ్,ఆకుల నరేందర్,గంధం రాజు,సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పెంట "సిరి" నేలమట్టం!!

- నాళా కబ్జా నేపథ్యంలో కూల్చి వేసిన మున్సిపల్
- అనుమతులు ఉన్నాయని బాధితుని ఆవేదన
- చర్యలపై మాజీ ఎమ్మెల్యే చందర్ తీవ్ర ఆగ్రహం

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి) కార్పొరేటర్ పెంట "సిరి" నేలమట్టం అయినది. వివరాల్లోకి వెళితే... రామగుండం నగర పాలక సంస్థ అడ్డగుంట చెరువు నాళా ఆక్రమించి ఫంక్షన్ హాల్ నిర్మించిన నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసిన యాజమాన్యం స్పందించకపోవడంతో మంగళవారం పోలీసు బందోబస్తు నడుమ సిరి ఫంక్షన్ హాలుని కూల్చివేశారు నగరపాలక అధికారులు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంతో కూల్చి వేసినట్లు అధికారులు వివరించారు.

కూల్చివేసే సందర్భంలో కాస్త గందరగోళం ఏర్పడినది. ఫంక్షన్ హాల్ యజమాని పెంట రాజేష్ కోర్టు నోటీసు ఉన్నదని, సరైన అన్ని అనుమతులు ఉన్నాయని, అవసరమైతే సీజ్ చేయండి తప్ప కూల్చి వేయొద్దని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. సమయం ఇవ్వాలని కోరారు. అనంతరం మీడియాతో చందర్ మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆస్తి నష్టం చేసే పనులకు ఆజ్యం పోస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారని అన్నారు. ఇంతకంటే ఏమి చేస్తారు? చంపుతారా చంపండి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. చేస్తున్న ప్రతి చర్యకు ప్రజా క్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు.

తెలంగాణలో టీడిపి జెండా రెపరెపలాడిస్తాం!!

- పచ్చ జెండా, సైకిల్ సామ్రాజ్యానికి పూర్వ వైభవం తెస్తాం
- క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ, నాయకులు చంద్రబాబు
- టిడిపిలో చేరండి, 100 చెల్లిస్తే రూ.5 లక్షల ప్రమాదబీమా
- అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇచ్చిన రాజకీయ విశ్వవిద్యాలయం టీడీపీ
- టీటీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)తెలంగాణలో టిడిపి జెండా రెపరెపలాడిస్తాం అని అందుకోసం విశిష్ట కృషి చేస్తామని అన్నారు టీటీడీపీ మాజీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు. ఈ మేరకు మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు నాయకులు ఏడుకొండలు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..... పచ్చ జెండా, సైకిల్ సామ్రాజ్యానికి పూర్వ వైభవం తెస్తాం అని అన్నారు. క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ, నాయకులు చంద్రబాబు నాయుడు అని తెలిపారు. టిడిపిలో చేరండి, 100 చెల్లిస్తే రూ.5 లక్షల ప్రమాదబీమా పొందండి అని పిలుపు ఇచ్చారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇచ్చిన రాజకీయ విశ్వవిద్యాలయం టీడీపీ అని అన్నారు. 100 చెల్లించి

సభ్యత్వం తీసుకొన్న వారికి.. గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారని, అలాగే టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు అందించనున్నారు అని తెలిపారు. దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుంది అని పేర్కొన్నారు. ప్రతిపక్షాల విష ప్రచారాన్ని తిప్పికొట్టి... అధిక సంఖ్యలో టిడిపి సభ్యత్వం తీసుకొని పార్టీకి పూర్వ వైభవం వచ్చేలా రామగుండం నియోజకవర్గం నుంచి విశిష్ట కృషితో శ్రీకారం చుడతామని అన్నారు నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు. టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సీ. పెద్దపల్లి అధ్యక్షులు ముదిగంటి దామోదర్ రెడ్డి, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ చిటికెల రాజలింగం, పెగడపల్లి రాజనర్సు, ఎర్రం అంకి రెడ్డి, కొండి శ్రీనివాస్, బెక్కం వీరేందర్, నారెడ్డి స్వరాజ్యం, బరిగెల కళావతి, చిట్యాల అశ్విని, మాటేటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

-కొత్త కమిషనర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

కుత్బుల్లాపూర్ నవంబర్ 5 (వార్తాప్రభ) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నేతలు మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ నూతన కమిషనర్ ఎస్. హరీష్ ను కలిసి పూలబొకే ఇచ్చి శు భాకాంక్షలు తెలియజేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కే సలీమా, నిరంజన్ తదితరులు కమీషనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ తరపున కమిషనర్ కు మెమోరాండం సమర్పించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు జర్నలిస్టుల సమస్యలపై దాదాపు అరగంట సేపు కమీషనర్ తో చర్చించడం జరిగింది. ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై చర్చించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య గత నలభై ఏళ్లుగా పెండింగ్ లో ఉందని, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ, దక్కన్ సొసైటీ, తెలంగాణ సొసైటీ తదితర సొసైటీలలో సభ్యులుగా ఉన్న జర్నలిస్టులతో పాటు ఏ సొసైటీలో లేని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాల ఇవ్వాలని వారు కోరారు. అదేవిధంగా జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇచ్చినప్పటికీ ఏ ఒక్క ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేయడంలేదని, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కూడా హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు.చిన్న పత్రికలకు సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయని, ఆ సమస్యలను పరిష్కరించి చిన్న పత్రికలను ఆదుకోవాలని అన్నారు. మీడియా అకాడమి ఛైర్మన్ అనుసరిస్తున్న ఏకపక్ష ధోరణిపై వారు కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై కమీషనర్ హరీష్ స్పందిస్తూ, జర్నలిస్టుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

దిగ్విజయంగా కొనసాగుతున్న బిజెపి సభ్యత్వం!!

- మహాశక్తి మోడి, బిజెపితోనే దేశాభివృద్ధి
- బిజెపి సభ్యత్వంతో మోడీ నాయకత్వంపై నమ్మకం
- పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)రామగుండం నియోజకవర్గ ప్రాంతంలో పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో దిగ్విజయముగా సభ్యత్వ నమోదు కార్యక్రమం గత నెల రోజులుగా కొనసాగుతున్నది. ఈ మేరకు మంగళవారం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మీ నగర్ ప్రాంతంలో సభ్యత నమోదు కార్యక్రమంలో సోమవారం లావణ్య, రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..... మోడీ నాయకత్వంలో దేశం పురోగతి సాధిస్తున్నదని తెలిపారు. మహాశక్తి మోడి, బిజెపితోనే దేశాభివృద్ధి అని తెలిపారు. ప్రజలందరూ బిజెపి సభ్యత్వం తీసుకుని మోడీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నారని అన్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రతి కార్యకర్త వందమంది చొప్పున సభ్యత్వ నమోదు చేసి వివరాలను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికిన యుగంధర్ రెడ్డి

కూకట్ పల్లి, నవంబర్5 (వార్తాప్రభ): హైదరాబాద్ బోయిన్ పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్ లో నిర్వహించనున్న కుల గణన సంప్రదింపుల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొంటున్న ఏఐసీసీ అగ్రనేత,లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీ కి బోయిన్ పల్లి (చిన్న తోకట)వద్ద కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ మరియు కూకట్ పల్లి ముఖ్యనాయకులతో ఘన స్వాగతం పలికిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి.

వార్తా ప్రభ

హైదరాబాద్

అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కోసమే కూల్చివేతలు!!

- ఆక్రమిత నిర్మాణాలతో ప్రజానీకానికి ఇబ్బందులు
- ఏడాది, రెండేళ్ల తర్వాత ఎమ్మెల్యే ఆలోచన స్పష్టంగా కనిపిస్తుంది
- కాంగ్రెస్ నాయకులు ధీటి బాలరాజు

పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి) అటు రాష్ట్రంలోని రాజధాని హైదరాబాదులో ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, ఇటు రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి లక్ష్యంగా కబ్జా స్థలాల నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నారని మీడియాతో వివరాలు వెల్లడించారు మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీటి బాలరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన కోసమే కూల్చివేతలు కొనసాగుతున్నాయని, సాధారణ ప్రజలందరూ ఈ చర్యలను స్వాగతిస్తున్నారని తెలిపారు. ఆక్రమిత నిర్మాణాలతో ప్రజానీకానికి ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో కూల్చివేతలు సరైనవే అని అభిప్రాయపడుతున్నట్లు తెలిపారు. ఏడాది, రెండేళ్ల తర్వాత ఎమ్మెల్యే ఆలోచన స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు. డేరింగ్ అండ్ డాషింగ్ నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అతి త్వరలోనే చరిత్ర సృష్టించే రామగుండం నియోజకవర్గాన్ని నిర్మించనున్నారని అన్నారు.

" ఈశా రిజువనేషన్ ట్రోఫీ 2024 క్రీడలు"

- "షో మ్యాచ్ ఆడిన అడ్డగూడూరు మండల మహిళలు"

అడ్డగూడూరు: నవంబర్ 5(వార్త ప్రభ)అడ్డగూడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో దక్షిణ భారతదేశంలో జరుగుతున్న గ్రామీణ ఆటల సందర్భంగా ఈశా రెజువనేషన్ 2024 క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల మహిళలు త్రో బాల్,ఇతర ఆటలు ఆడటం జరిగింది.. ఈ సందర్భంగా ఈశా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుత కాలానికి మహిళలు,పురుషులు తమ సొంత పనులలో బిజీ జీవితాన్ని గడుపుతూ శారీరకంగా, మానసికంగా ప్రశాంతత లేకుండా జీవిస్తున్నారని క్రీడలో పాల్గొనడం ద్వారా వారికి ఐక్యమత్యం, లీడర్షిప్, మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. వీటి ద్వారా ప్రతి ఒక్కరికి గెలవాలని తాపత్రయం ఉంటుందని ఒకవేళ ఓటమి చెందిన నిరాశ చెందకుండా మరోసారి గెలవడం కోసం ప్రయత్నాలు కొనసాగించడానికి ఉపయోగకరంగా క్రీడలు ఉంటాయని అన్నారు.. 14 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ ఈ ఉచిత అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని జట్టులోని ఆటగాళ్లందరూ ఒకే గ్రామపంచాయతీ కి చెందిన వారై ఉండి ఓకే గ్రామపంచాయతీ నుండి అనేక జట్లు పాల్గొనవచ్చు.. సభ్యులందరికీ ఆధార్ కార్డు ఉండాలని తెలిపారు.. దీనికి ఆన్లైన్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ WWW.isha.co/gramotsavam-teluguచేసుకోవచ్చని అన్నారు.

రాహుల్ కు స్వాగతం చెప్పేందుకు భారీ ఎత్తున వెళ్ళిన ఎమ్మెల్యే గాంధీ,వారి శ్రేణులు

శేరిలింగంపల్లి,నవంబర్ 5 (వార్తాప్రభ):తెలంగాణలో జరుగనున్న సమగ్ర కులగణన సమీక్షా సమావేశంలో భాగంగా బోయిన్ పల్లి లో జరుగనున్న సమీక్షా సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అభిమానులతో కలిసి భారీ వాహన శ్రేణితో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ప్రారంభించనున్న సమగ్ర కులగణనపై ప్రజలు,మేధావులు,పౌర హక్కులు,విద్యార్థి,కుల సంఘాల నేతలు,వివిధ సామాజిక వర్గాల వారి సలహాలు,సూచనలు స్వీకరించడానికి హైదరాబాద్ విచ్చేయనున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కి ఘన స్వాగతం పలకడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బయలు దేరడం జరిగినదని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపట్టడం చాలా గొప్ప విషయం అని,ఎన్నో ఏండ్ల కళ నెటితో నెరవేరునని,సమగ్ర కులగణన చేపట్టడం హర్షించదగ్గ విషయం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

ప్రతి ఒక్క రైస్ మిల్లర్లు ప్యాడిని దిగుమతులు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

జగిత్యాల, నవంబర్ 05 (వార్తాప్రభ)::ప్రస్తుత సీజన్ లో ప్రతి ఒక్క రైస్ మిల్లర్లు ప్యాడిని దిగుమతులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు.మంగళవారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా రైస్ మిల్లర్ల తో సమావేశం నిర్వహించారు. ముందుగా రా రైస్ మిల్లర్లు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు తమ యొక్క సమస్యలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు.

ఎడిటోరియల్

ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యలు.. ఇరకాటంలో పార్టీలు..!

ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నేతగా మారారు ప్రశాంత్ కిషోర్. కీలక సమయాల్లో కీలక పార్టీల గెలుపు కోసం వ్యూహకర్తగా పనిచేసిన ఆయన.. తానే స్వయంగా పార్టీని స్థాపించారు. జన్ సురాజ్ పేరుతో పార్టీని ప్రకటించి బిహార్ ఎన్నికల బరిలో నిలిచారు. ఇప్పుడు ఆయనే ఇతర పార్టీలకు సవాల్ విసురుతున్నారు.ప్రశాంత్ కిషోర్ 2014లో సార్వత్రిక ఎన్నికలతో ఆయన పేరు వెలుగులోకి వచ్చింది. ఆ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడంతో పీకే పేరుకు పబ్లిసిటీ వచ్చింది. ఆ పార్టీకి ఆ సమయంలో వ్యూహకర్తగా వ్యవహరించారు. మోడీ విజయంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 2015 బిహార్ ఎన్నికల్లో జేడీయూ-ఆర్జేడీల మహాఘాట్ బంధన్‌కు ప్రశాంత్ కిషోర్ వ్యూహకర్తగా పనిచేశారు. ఇక.. 2017లో పంజాబ్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఆయన వ్యూహాలతోనే అక్కడ కాంగ్రెస్ గెలుపొందింది. అలాగే.. 2019 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో జగన్ పార్టీకి ఎన్నికల వ్యూహకర్తగా పనిచేశారు. వైఎస్సార్సీపీకి సలహాదారుగా వ్యవహరించారు. దాంతో ఆ ఎన్నికల్లో జగన్ పార్టీ ఘన విజయం సాధించింది. జగన్ ముఖ్యమంత్రి అయ్యారు.2020లో ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ఘన విజయానికి పీకేనే కారణం అయ్యారు. ఇక 2021లో తమిళనాడులో డీఎంకే, పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ కోసం పీకే కీలకంగా పనిచేశారు. అయితే.. 2023 నుంచి ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. తన ఐ-ప్యాక్ నుంచి తప్పుకున్నారు. ఎన్నికల వ్యూహకర్త బాధ్యతల నుంచి తప్పుకుని సొంతంగా పార్టీని స్థాపించారు. జన సూరజ్ పేరుతో పార్టీని పెట్టి బిహార్‌లో పాదయాత్ర సైతం చేపట్టారు. అయితే.. ఇటీవలే దానిని రాజకీయ పార్టీగానూ మార్చారు. కామన్ సివిల్ కోడ్ అంశంపైనా ఆయన స్పందించారు. ప్రజాభిప్రాయం లేకుండా ఏకాభిప్రాయంతో ముందుకు పోవడం సరికాదన్నారు.అయితే.. ఇటీవల ప్రశాంత్ కిషోర్ మరికొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. పీకే ఎన్నికల స్ట్రాటజిస్ట్‌గా పనిచేస్తే ఆయన ఎంత చార్జ్ చేస్తారో ఇంతవరకూ ఎవరికీ తెలియదు. పనిచేయించుకున్న పార్టీకి, ఆయనకు తప్పితే బహిరంగంగా ఏనాడూ ఎక్కడా చెప్పలేదు. కానీ.. బిహార్‌లోని బెలాగంజ్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో.. ఎన్నికల వ్యూహకర్తగా ఆయన వసూలు చేసే ఫీజుపై కీలక కామెంట్స్ చేశారు. రాజకీయ పార్టీలకు సలహాదారుగా పనిచేసి.. తాను అందించిన సేవలకు తీసుకునే ఫీజును చెప్పకనే చెప్పారు.తాను ఏదైనా పార్టీకి వ్యూహకర్తగా పనిచేస్తే అందుకు ఫీజు కింద రూ.100 కోట్లు తీసుకుంటానని పీకే చెప్పారు. కొన్ని కొన్ని సందర్భాల్లో అంతకుమించి కూడా తీసుకుంటానని అన్నారు. వివిధ రాష్ట్రాల్లోని పది ప్రభుత్వాలు తన వ్యూహాలతోనే నడుస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఒక ఎన్నికల కోసం తాను వ్యూహకర్తగా పనిచేస్తే రెండేళ్ల పాటు తన పార్టీని నడుపుకోవచ్చున్న అభిప్రాయం వ్యక్తం చేశారు.అయితే.. ఎట్టకేలకు పీకే తన ఫీజుపై చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు మరో చర్చ రచ్చ జరుగుతోంది. ఒక్కో పార్టీకి సలహాదారుగా పనిచేస్తే రూ.100 కోట్లు తీసుకుంటానని చెప్పిన పీకే.. మరి అందులో నుంచి చెల్లించాల్సిన పన్ను చెల్లించారా అన్న చర్చ నడుస్తోంది. రూ.100 కోట్ల నుంచి సుమారుగా రూ.40 కోట్ల వరకు ఆయన టాక్స్ కట్టాల్సి ఉంటుంది. మరి.. ఇన్ని పార్టీలకు ఇన్ని వందల కోట్లు వసూలు చేసిన ఆయన కేంద్రానికి ఏ మేరకు పన్నులు చెల్లించారని పలు పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. వంద కోట్ల రూపాయలకు సంబంధించి ఆయన భారత ప్రభుత్వానికి లెక్కలు చెప్పారా..? అని నిలదీస్తున్నాయి. వసూలు చేసిన వంద కోట్ల నుంచి రూ.40 కోట్లు టాక్స్ పే చేశారా..? లేదా..? అని ప్రశ్నిస్తున్నాయి. ఇదే అంశాన్ని బిహార్‌లో ఇతర పార్టీలు అస్త్రంగా మలచుకోబోతున్నాయి.అటు.. పీకే వ్యాఖ్యలతో పార్టీలు కూడా ఇరకాటంలో పడ్డాయి. ఒక్కో స్ట్రాటజీకి ఆయన రూ.100 కోట్లు తీసుకుంటా అని చెప్పారు. దాంతో ఇప్పటివరకు ఆయనతో పనిచేయించుకున్న పార్టీలు ఆ రూ.100 కోట్లను ఎన్నికల ఖర్చులో చూపాయా..? అసలు ఆ రూ.100 కోట్లను ఎలా సమకూర్చారు..? పార్టీలు ఎక్కడి తెచ్చి పీకేకు ఇచ్చాయి..? వీటి గురించి సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఇప్పుడు పార్టీలపై ఎంతైనా ఉంది. అటు పీకే కూడా టాక్స్ చెల్లింపుపైనా వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని నెట్టింట చర్చ నడుస్తోంది.

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కుటుంబ సభ్యులు

కనిగిరి నవంబర్ 5 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, సతీమణి డాక్టర్ కవిత ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం తిరుపతి, తిరుమల దేవస్థానం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ని కుమారుడు జయసింహారెడ్డి, కుమార్తె ఊహశ్రీ లతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు డాక్టర్ ఉగ్ర, డాక్టర్ కవిత ల వైవాహిక జీవితం నిండు నూరేళ్లు ఆనందంగా సాగాలని ఆశీర్వచనాల తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారి పట్టు వస్త్రం తో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఇంటింటా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

కలువాయి నవంబరు 04 (వార్తాప్రభ) మండలంలో మంగళవారం వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రతి కార్యకర్తకు మరియు ప్రజలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండాలని గ్రామంలో ఇంటింటా సభ్యత్వ కార్యక్రమాన్ని కలువాయి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా రఘురామిరెడ్డి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవాడలో మొట్టమొదటిసారిగా సీ - ప్లేన్ ప్రారంభోత్సవ కార్యక్రమం

విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మరో అద్భుతమైన వేడుక "సీ - ప్లేన్", విజయవాడ నగరంలో మొట్టమొదటిసారిగా ప్రారంభానికి రంగం సిద్ధమైంది. నవంబర్ 9వ తేదీన బబ్బురి గ్రౌండ్స్, పున్నమిఘాట్ వద్ద చేపడుతున్న సీ - ప్లేన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు ఘనంగా జరగాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం సీ - ప్లేన్ ప్రారంభోత్సవ వేడుకకు మ్యారిటైం బోర్డ్ సీఈవో ప్రవీణ్ ఆదిత్య, సబ్ కలెక్టర్ కె. చైతన్య, ఈవెంట్ ఆర్గనైజర్ తో కలిసి బబ్బురి గ్రౌండ్స్ పునమిఘాట్ వద్ద సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సీ - ప్లేన్ ప్రారంభోత్సవ వేడుకలకు సీటింగ్ అరేంజ్మెంట్స్, ప్రవేశ ప్రణాళిక, త్రాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాట్లు చేయాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. విజయవాడలో ప్రధాన ప్రాంతాలలో ఎల్సిడిల ద్వారా సిప్లేన్ లైవ్ ను ప్రజలు వీక్షించే అవకాశాన్ని కల్పించేలాంటి అంశాలపై అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు, బబ్బురి గ్రౌండ్స్ లో కార్యక్రమానికి కావాల్సిన వసతులు తదితర అంశాలన్నీ ఎటువంటి లోపం లేకుండా

జరగాలని అధికారులకు మరొక్కమారు ఆదేశించారుఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, జాయింట్ డైరెక్టర్ అమృత్ , పి. వో (యు సి డి) ఇన్చార్జ్ డాక్టర్ లత, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదులో గంగవరపు మురళికి రాష్ట్ర స్థాయిలో 20వ ర్యాంకు

● తెదేపా నాయకులకు సీనియర్ తెదేపా నాయకులు గంగవరపు మురళి అంకిత భావం ఆదర్శం ● మురళిని అభినందించిన ఎంపీ కేశినేని చిన్ని

విజయవాడ పశ్చిమ నవంబర్ 5: (వార్తా ప్రభ ప్రతినిధి) తెలుగుదేశం సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో 20వ ర్యాంకును గంగవరపు మురళీమోహన రావు సాధించడం అభినందనీయమని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అభినందించారు. మంగళవారం ఎంపీ చిన్నిని గంగవరపు మురళి కలిసి తెలుగుదేశం సభ్యత్వ నమోదు విషయాలను వివరించారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల నమోదు విషయంలో 500 కు పైగా అభ్యర్థులను తాము కలసి నమోదు చేయించడం జరిగిందని గంగవరపు మురళి ఎంపీ కి వివరించారు. దానికి సంబంధించిన రికార్డులను మురళీ విజయవాడ ఎమ్ పి కి అందించగా దీనిపై ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ తెలుగుదేశం సభ్యత్వ విషయంలో , పట్టభద్రుల సభ్యత్వ నమోదు విషయంలో గంగవరపు మురళీ కృషిని అభినందించారు. ఇదే రీతిలో పనిచేయాలని మురళికి సూచించారు. ఎంపీ చిన్నిని కలిసిన వారిలో గంగవరపు మురళితో పాటు తెలుగుదేశం నాయకులు బెవర సాయి సుధాకర్, నర్రా వంశీధర్, షేక్ నాగుల్ మీరా, గాలిబ్ షా, గంగవరపు లోకేష్, చుంట్ర అఖిల్



తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో ఉద్యోగ విధులు

జిల్లా ఎస్పీ తమకు ఆదర్శం

మచిలీపట్నం నవంబర్ 5 : (వార్తాప్రభ ప్రతినిధి) ఉద్యోగ విధులను భారంగా కాకుండా బాధ్యతగా నిర్వర్తించేవారు అతి కొద్దిమంది ఉంటారు. కొంతమంది ఉద్యోగులు కొంచెం సమయం దొరికిన ఉద్యోగ విధులను తప్పించుకొని సొంత పనులు చేసుకుంటారు. మరి కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో కష్టపడి పోయామనే భావనతో అలసి సొలసి ఉద్యోగాలు చేస్తూ ఉంటారు. ఇలాంటి వాళ్ళ అందరి కి తమ బాధ్యతను గుర్తు చేస్తూ ఎంత కష్టమొచ్చినా ఉద్యోగ విధులను నిర్వర్తించాలని దృఢ సంకల్పం తో ఉన్న కానిస్టేబుల్లు ఉద్యోగ విధులను నిర్వర్తించి ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమంటున్నారు. నిత్యం ప్రజలకు సేవ చేస్తూ ప్రజల్లో మామేకమై ,తాము తీసుకునే జీతానికి న్యాయం చేయాలని ఆత్మసాక్షిగా అంకితభావ ంతో ఉద్యోగ విధులు నిర్వర్తిస్తున్నారు కానిస్టేబుల్లు. మచిలీపట్నం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారుల ఆదేశాల మేరకు సబ్ ట్రెజరీ



ఆఫీసును ఆధునీకరణ పనులు చేస్తున్నారు. ఆధునీకరణ పనుల్లో భాగంగా మరమ్మత్తులు చేస్తున్న సబ్ ట్రెజరీ గార్డుల కార్యాలయాన్ని చెట్టు కిందకి మార్చుకునీ ఉద్యోగ విధులను నిర్వహిస్తున్నారు. ఆ ఇద్దరు కానిస్టేబులు తన వృత్తి ధర్మం పాటిస్తూ ఆఫీసు ఉన్న లేకపోయినా, తమకు సదుపాయాలు ఉన్నా లేకపోయినా తన ఉన్నత అధికారి సూచించిన ఉద్యోగ విధులు నిర్వర్తించ డమే తమ బాధ్యతగా సాటి ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. కలెక్టర్ కార్యాలయంలో సబ్ ట్రెజరీ గార్డులుగా ఉద్యోగం చేస్తున్న ఆ ఇద్దరు కానిస్టేబుల్ లకు రోజుకి 18 గంటలు అలుపు లేకుండా విధులు నివర్తిస్తున్న జిల్లా ఎస్పీ గంగాధర్ రావు ఆదర్శమంటున్నారు.ఎండను లెక్కచేయకుండా చెట్టు కింద విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు సలాం కొడుతున్న స్థానికులు. ఎండను, దుమ్మును సైతం లెక్కచేయకుండా ఉద్యోగ విధులను చెట్టు కింద రాత్రి సమయంలో కూడా నిర్వహిస్తున్న పోలీసులు ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్నారు.

వైసీపీ సోషల్ మీడియాను చూసి కూటమి ప్రభుత్వం భయపడుతోంది

-వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు

విజయవాడ,నవంబర్ 5 : (వార్తాప్రభ ప్రతినిధి)వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులపై ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనంలో నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా సమావేశం మల్లాది విష్ణు ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో వైసీపీ సోషల్ మీడియా వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 నెలల కాలంలో రాష్ట్ర ప్రజలు ఎన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారో ప్రత్యక్షంగా చూస్తున్నామని ఈ సందర్భంగా మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఇసుక మాఫియా పేట్రేగిపోతోందని., విద్యుత్ ఛార్జీలు, నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. మహిళలపై దాడులు, అఘాయిత్యాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో వ్యవస్థలు ఎంత అధ్వాన్నంగా పనిచేస్తున్నాయో స్వయంగా డీప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాటలు వింటేనే అర్థమైపోతుందన్నారు. ఈ వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్న వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతును ఈ ప్రభుత్వం నొక్కే ప్రయత్నం చేయడం దారుణమని మల్లాది విష్ణు అన్నారు. వైఎస్సార్ సీపీ సోషల్ మీడియాను చూసి కూటమి ప్రభుత్వం భయపడుతోందన్నారు. గుంటూరు జిల్లా వల్లభాపురంలో రైతు ఆళ్ల జగదీశ్వరరెడ్డి, కృష్ణాజిల్లా కానూరు సనత్ నగర్లో పంక్చర్ షాప్ యజమాని ఇస్మాయిల్ మహ్మద్ సహా ఇప్పటివరకు వందల మంది సోషల్ మీడియా యాక్టివిస్టులపై పెట్టిన అక్రమ కేసులే ఇందుకు నిదర్శనమన్నారు. ఒక్క సెంట్రల్ నియోజకవర్గ పోలీస్ స్టేషన్ల పరిధిలోనే 6 అక్రమ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు నిబంధనలను సైతం ఉల్లంఘించి అర్ధరాత్రి వేళ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారు. చివరకు అయ్యప్ప మాలలో ఉన్న వారిపైనా దౌర్జన్యంగా వ్యవహరించి అరెస్టులు చేయడం బాధాకరమన్నారు. అదే తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండగా లండన్, అమెరికా సహా ఇతర దేశాల నుంచి దొంగ ఐడీలతో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వ్యక్తిత్వ హనన చేస్తూ పోస్టులు పెట్టేవారని గుర్తుచేశారు. వైఎస్ విజయమ్మ గారి కారు టైర్ పంక్చర్ అయిన సమయంలోనూ ఏరకంగా విష ప్రచారం చేశారో చూశామన్నారు. కానీ ఈ ప్రభుత్వంలో ప్రజలకు

వాస్తవాలను తెలియజేసినందుకు వైసీపీ సోషల్ మీడియా శ్రేణులపై కక్ష సాధింపులకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సోషల్ మీడియా యాక్టివిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం కూటమి ప్రభుత్వ అక్రమ కేసులకు ఎవరూ అధైర్యపడొద్దని.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు ధైర్యం చెప్పారు. ఎలాంటి న్యాయ సహాయం కావాలన్నా కేంద్ర కార్యాలయం నుంచి వెంటనే స్పందన ఉంటుందన్నారు. రాష్ట్రంలో 40 శాతం ఓటు బ్యాంకుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని.. గడిచిన 5 నెలల కాలంలో ఈ శాతం మరింత పెరిగిందన్నారు. ప్రజలందరూ వైసీపీ వైపు చూస్తున్నారని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలందరూ ఏకపక్షంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కనుక సోషల్ మీడియా యాక్టివిస్టులందరూ ధైర్యంగా ఉండాలని.. అవసరమైతే సుప్రీంకోర్టు తలుపు తట్టడానికైనా తాము సిద్ధమని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను సోషల్ మీడియా వేదికగా ఎండగడుతూనే.. వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన మంచిని ప్రజలకు వివరించాలన్నారు. అలాగే ప్రతినెలా ఒకటో తేదీన నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశం క్రమం తప్పకుండా నిర్వహించుకుందామని తెలియజేశారు. అంజిరెడ్డి మాట్లాడుతూ.. సూపర్ సిక్స్ అంటూ అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్.. చివరకు డకౌట్ అయిందని ఎద్దేవా చేశారు. పోలీస్ వ్యవస్థను కూడా చివరకు కూటమి జేబు సంస్థగా మార్చివేసి.. సుప్రీంకోర్టు మెట్లు ఎక్కేలా చేస్తున్నారని విమర్శించారు. డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో మహిళలు ఆర్థికంగా బలంగా ఉండేవారని.. కానీ ఈ ప్రభుత్వంలో కనీస రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. ఏ ఇంట్లో సంక్షేమం, ఏ ప్రాంతంలోనూ అభివృద్ధి కనిపించడం లేదన్నారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో మల్లాది విష్ణు సహకారంతో తన డివిజన్లో రూ. 60 కోట్ల మేర అభివృద్ధి పనులు జరగగా.. ఈ ప్రభుత్వంలో పనులన్నీ ఆగిపోయాయన్నారు. వీటన్నింటినీ సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలని శ్రేణులకు సూచించారు. కార్యక్రమంలో 33వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ శర్వాణిమూర్తి, నాయకులు అలంపూర్ విజయ్, కుక్కల రమేష్, కాళ్ల ఆదినారాయణ, సోషల్ మీడియా కన్వీనర్లు, యాక్టివిస్టులు పాల్గొన్నారు

వి ఎమ్ సి కమిషనర్ కి మున్సిపల్ వర్కర్స్ సమస్యలపై
యూనియన్ ఏఐటియుసి నాయకుల వినతిపత్రం అందజేత

● మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన కమిషనర్

విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ నగరంలో ఉన్న మున్సిపల్ వర్కర్స్ ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్రని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా మాట్లాడుతూ బుడమేరు వరద ముంపు కాలంలో మున్సిపల్ కార్మికులు చేసిన కృషిని గుర్తించి ఒక నెల జీతాన్ని బోనస్ గా ప్రకటించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించేలా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం 26,000 ఉండాలని ఆ పత్రంలో విజ్ఞప్తి చేశారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, రిటైర్మెంట్ వయసు 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలు పెంచాలని, పెరుగుతున్న నగరం విస్తరణకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను కూడా పెంచాలని కోరారు. ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన స్పందించాలని కోరారు. కమిషనర్ని కలిసిన వారిలో ఏఐటీయూసీ అధ్యక్షులు కేతర్ ఆంజనేయులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.వి.ఎస్ చలం, గౌరవ అధ్యక్షులు జక్కి జేమ్స్, కోశాధికారి తుపాకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనకదుర్గమ్మ నిత్యాన్నదాన ట్రస్ట్ కి రూ 1,01,116 విరాళం అందజేత

విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై మంగళవారం జయప్రకాశ్ నగర్, విజయవాడ-08 కు చెందిన నువ్వుల భాస్కర్ రావు, విజయలక్ష్మి కుటుంబసభ్యులతో కలిసి శ్రీ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం నిమిత్తం నువ్వుల దుర్గ చంద్ర కౌశిక్, రవళి పేరున అన్నదానం జరుపుటకు ఆలయ ఈవో కె ఎస్ రామరావు ని కలిసి రూ. 1,01,116/- లను విరాళంగా అందజేశారు.అనంతరం వీరికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదార్వచనం కల్పించగా ఈవో అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, పుస్తకాలు, చిత్రపటం అందజేశారు.

ద్విచక్ర వాహన చోదకులపై ఉక్కుపాదం మోపిన వెస్ట్ ట్రాఫిక్ సి.ఐ

● విధుల నిర్వహణలో చోదకులకు ముచ్చెమటలు పుట్టించిన సింగయ్య...

గుంటూరు నవంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి):- గుంటూరు జిల్లా ఎస్పీ యస్. సతీష్ కుమార్ మైనర్ డ్రైవింగ్ ను కట్టడి చేసే దిశగా విధులను నిర్వర్తించాలని హుకుం జారీ చేయటంతో గుంటూరు అర్బన్ ట్రాఫిక్ డి.యస్.పి యం.రమేష్ సూచనతో వెస్ట్ ట్రాఫిక్ సి.ఐ సి.హెచ్. సింగయ్య ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల లాడ్జి సెంటర్ ఏరియాలో గట్టి నిఘాతో మాటు వేసి ఎలాంటి ఒత్తిళ్ళకు తలవంచకుండా నిర్మొహమాటంగా విధులను సూటిగా నిర్వర్తించి ఆయా ద్విచక్ర వాహనాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులు సక్రమంగా లేని ద్విచక్ర వాహన చోదకులకు పెనాల్టీ విధించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ లతో పాటు మైనర్ డ్రైవింగ్ తో రోడ్లపై కేరింతలు కొడుతూ మితిమీరిన వేగంతో అటు ఇటు మెలికలు తిప్పుతూ దారిలో వెళుతున్న వారి సైతం హడలీ పోయే రీతిలో బడాయి కోరుగా సంచరిస్తున్న పోరగాండ్లను గుర్తించి అదుపులోకి తీసుకోవటంతో పాటుగా వారి మాతాపి తలతో ఓ రేంజ్ లో పదునైన పదజాలంతో ఘాటుగా కౌన్సెలింగ్ నిర్వహించి ఇక నుండి ట్రాఫిక్ పోలీసుల వినయాన్ని మీ పరిగణలోకి తీసుకోకుండా హద్దు మీరి ఇష్టానుసారంగా ప్రవర్తించితే ట్రాఫిక్ పోలీసులు తీసుకొను చట్టపరమైన తగు చర్యలకు బాధ్యులు కాగలరని హెచ్చరికలు జారీ చేశారు. ఈసందర్భంగా వెస్ట్ ట్రాఫిక్ సి.ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోదకులు లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని... డ్రైవింగ్ చేసే సమయంలో మద్యం జోలికి వెళ్ళరాదని...అలాగే విధిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడపడం ఉత్తమమైన మార్గమని తత్ఫలితంగా ఎలాంటి అపంతరాలకు తావివ్వకుండా మీ కుటుంబ సభ్యులతో పది కాలాలు పాటు చల్లగా వర్ధిల్లు గలరని సూచించారు.

ఎమ్మెల్యేలు, అధికారుల సహకారంతో పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు నిలబెడతాను

● దిశ ఛైర్మన్, ఎంపి కేశినేని శివనాథ్ ● కలెక్టర్ కార్యాలయంలో జరిగిన దిశ సమీక్షా సమావేశం ● దిశ ఛైర్మన్ గా ఈ సమావేశాన్ని నిర్వహించిన ఎంపి కేశినేని శివనాథ్ ● ఈ సమావేశంలో సెంట్రల్ స్కీమ్స్ అమలు పై చర్చ ● సోర్స్ ఆఫ్ వాటర్ నుంచి ట్యాప్ కనెక్షన్ కు డిపిఆర్ లు సిద్ధం ● జల్ జీవన్ మిషన్ వంద శాతం పూర్తి చేసేందుకు కృషి ● తిరువూరులో ఎన్.ఐ.ఆర్.డి ద్వారా క్లస్టర్ ఏర్పాటు అంగన్ వాడీ కేంద్రాల్లో హైజినిక్ కిచెన్ ఏర్పాటు

విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) ఎన్టీఆర్ జిల్లాలో సెంట్రల్ స్కీమ్స్ అమలు వంద శాతం వుండేలా కృషి చేస్తాను. అలాగే రాబోయే రెండు సంవత్సరాల్లో అమరావతి రాజధాని ప్రాంతంలో వున్న విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, జిల్లా అధికారుల సహకారంతో అన్ని విధాలుగా ముందుకి తీసుకువెళతానని దిశ చైర్మన్, ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య మీటింగ్ హాల్ నందు మంగళవారం దిశ చైర్మన్, ఎంపి కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణా కమిటి (దిశ) సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇన్చార్జ్ కలెక్టర్ నిధిమీనా, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కొలికపూడి శ్రీనివాసరావు, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఉమ్మడి కృష్ణా జిల్లా జడ్.పి సి.ఈ.వో కె.కన్నమ నాయుడు, ఎన్.టి.ఆర్. జిల్లా డి.ఆర్.వో ఎమ్.లక్ష్మీ నరసింహంలతోపాటు జిల్లా అధికారులు, దిశ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశం అనంతరం దిశ ఛైర్మన్, ఎంపి కేశినేని శివనాథ్ సమావేశంలో జరిగిన విషయాలను మీడియాకి వెల్లడించారు. మీడియాతో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ దిశ కమిటీ సమీక్షా సమావేశంలో చర్చించిన పలు అంశాలకు సంబంధించి అధికారులు పూర్తి సమాచారంతో రావటం చాలా ఆనందం కలిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎన్టీఆర్ జిల్లాలో ఏ విధంగా అమలు అవుతున్నాయో పర్యవేక్షించి, అమలు కాని పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించటమే దిశ కమిటీ ముఖ్యోద్దేశ్యం అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో అమలు అవుతున్న సెంట్రల్ స్కీమ్స్ పై చర్చించటం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో జల్ జీవన్ మిషన్ అమలు విషయంలో ఎన్టీఆర్ జిల్లా ఐదో స్థానంలో వుందన్నారు. రాబోయే ఏడాదిలో ఎన్టీఆర్ జిల్లాలో జల్ జీవన్ మిషన్ పథకాన్నివందశాతం పూర్తి చేసే విధంగా అధికారులతో కలిసి కృషి చేసే అంశం చర్చించినట్లు తెలిపారు. అలాగే జల్ జీవన్ మిషన్ వినియోగించి సోర్స్ ఆఫ్ వాటర్ నుంచి టాప్ కనెక్షన్ ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించేందుకు డిపిఆర్ లు రెడీ చేయిస్తున్నట్లు తెలిపారు.. ఇక ఎన్టీఆర్ జిల్లాలో వున్న అన్ని పి.హెచ్.సి ల్లో మరిన్నీ వైద్య సదుపాయాలు కల్పించి అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసే అంశంపై మాట్లాడుకున్నట్లు చెప్పారు. అలాగే జిజిహెచ్ అభివృద్ధి కోసం గత పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డాని 130 కోట్ల రూపాయాలు మంజూరు చేయాల్సిందిగా అభ్యర్థన చేసే విషయం గుర్తు చేశారు. ఆ విషయం పై కూడా అధికారులతో చర్చించటంతోపాటు జిల్లాలో వైద్య సదుపాయాలను మెరుగుపర్చే విషయం చర్చించటం జరిగిందన్నారు. ఇక జిల్లాలో 857 అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలకు కావాల్సి వుంది. అలాగే కొన్ని అంగన్ వాడీ కేంద్రాలు సొంత భవనాలు వున్నా వాటికి కాంపౌండ్ వాల్ లేదు. ఈ సమస్యలు పరిష్కరించటంతో పాటు జిల్లాలోని అంగన్ వాడీ కేంద్రాల్లో హైజినిక్ కిచెన్ ఏర్పాటు చేసే విషయం పై చర్చించటం జరిగిందని తెలిపారు. అలాగే ఎడ్యుకేషన్ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి స్కూల్ లో గ్రౌండ్ వుండాలని కోరుకుంటున్నారు. అదే విధంగా ప్రతి స్కూల్ లో గ్రౌండ్ నిర్మించే విషయం పై చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. ఎడ్యుకేషన్ కి సంబంధించి డిటైయిల్డ్ రివ్యూ త్వరలో చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ అంశాలతో పాటు ప్రధాన మంత్రి సడక్ యోజన్ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల కనెక్టివిటీ పెంచే విషయం పై చర్చ జరిగిందని తెలిపారు. అదే విధంగా అగ్రికల్చరల్ డిపార్టమెంట్ కి సెంట్రల్ స్కీమ్స్ ద్వారా సబ్సిడీ వచ్చే పథకాలపై చర్చించినట్లు తెలిపారు. దేశంలోనే ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ ముందు వుంది. వ్యవసాయం రంగంలో కూడా ఎన్టీఆర్ జిల్లా ముందుండే విధంగా కృషి చేస్తామన్నారు. అగ్రికల్చర్ తోపాటు రూరల్ డెవలప్ మెంట్ కోసం ఎంతో మందికి ఉపాది కల్పించే విధంగా ఎన్నో సెంట్రల్ స్కీమ్స్ వున్నాయి.. నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ సెంటర్ (ఎన్.ఐ.ఆర్.డి) హైదరాబాద్ లో 256 ఎకరాల్లో వుంది. వీరు ట్రైనింగ్ ఇవ్వటంతో పాటు, సర్టిఫికెట్ అందించి ఉద్యోగం అవకాశాలు కల్పిస్తారు. వాళ్ల ద్వారా అగ్రికల్చర్,ఫుడ్ ప్రోసిసెంగ్ యూనిట్ అభివృద్ధికి తిరువూరు లో నాలుగైదు రోజుల్లో ఒక క్లస్టర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్.ఐ.ఆర్.డి సందర్శించి ఆ సంస్థ డైరెక్టర్ తో మాట్లాడటం జరిగిందన్నారు. హైదరాబాద్ లోని ఎన్.ఐ.ఆర్.డి సంస్థ ద్వారా రైతులకి , యువతకి ఉపాధి కల్పించేందుకు ఎన్నో స్కీమ్స్ వున్నాయి. అక్కడ యువతకి, రైతులకి శిక్షణ ఇప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించటమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. . ఒక కుటుంబానికి ఒక ఎంటర్ ప్రెన్యూర్ అనే నినాదంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకి వెళుతున్నారు. .అందుకే ఎన్టీఆర్ జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో ఎక్కువ మందికి ఏ విధంగా ఉపాధి కల్పించవచ్చు అనే విషయం, ఏ రంగం అభివృద్ధి కి కృషి చేయాలనే అంశం పై కూడా చర్చించటం జరిగిందన్నారు. ఎమ్.ఎస్.ఎమ్.ఈ స్కీమ్స్,క్లస్టర్స్ లోన్స్ కానీ ఏ విధమైన క్లస్టర్ ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనే అంశం పై కూడా చర్చించినట్లు చెప్పారు.అలాగే ఎన్టీఆర్ జిల్లాలో స్వచ్ఛ్ భారత్ లో భాగంగా 20 వేల టాయిలెట్స్ కట్టాలి. రాబోయే మార్చి ఏప్రిల్ కల్లా ఈ టాయిలెట్స్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే అంశం చర్చించటం జరిగిందని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో వో.ఎస్.డి ఎ.వెంకటరత్నం, దిశ కమిటీ సభ్యులు, సీపీవో వై.శ్రీలత, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, డ్వామా పీడీ ఎ.రాము, ఐసీడీఎస్ పీడీ జె.ఉమాదేవి, డీఈవో యూవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర, డాక్టర్ కవిత ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా

ఉర్దూ స్కూల్లో ప్యాడ్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ

పామూరు నవంబర్ 5 వార్తా ప్రభ ప్రతినిధి కనిగిరి నియోజకవర్గం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, సతీమణి డాక్టర్ కవిత ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం పామూరు పట్టణంలోని ఉర్దూ స్కూల్లో ఆర్ఆర్ రఫీ సౌజన్యంతో విద్యార్థులకు ప్యాడ్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అవధులు లేని ప్రేమాభిమానాలతో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, డాక్టర్ కవితల వైవాహిక జీవితం ఇలాగే ఆనందంగా సాగాలని మీరు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని, టిడిపి శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, ఇర్రి కోటిరెడ్డి, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, షేక్ షంషుర్, డాక్టర్ నాయబ్ రసూల్ ,ఫత్తు మస్తాన్, మోబినా మౌలాలి, ఖాజా రహమతుల్లా ,షేక్ చిన్న హాజీ మలన్, సలాం ఖాజా మొహిద్దిన్, తదితర టిడిపి శ్రేణులు పాల్గొన్నారు

శివాలయ ప్రాంగణంలో గుర్తు తెలియని మహిళ మృతి

చేజర్ల నవంబరు 05 (వార్తాప్రభ) మండల కేంద్రమైన స్థానిక శివాలయం ప్రాంగణంలో మంగళవారం ఉదయం గుర్తు తెలియని మహిళ మృతదేహం పడి ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు అక్కడికి చేరుకోవడం జరిగినది.విగటజీవిగా పడి ఉన్న ఆ మహిళ మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించడం జరిగినది. అనుమసముద్రంపేట ఎస్సై సైదులు చేజర్ల ఇన్చార్జ్ ఎస్ఐ గా సంఘటన స్థలానికి స్థానిక పోలీసులతో చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.గుర్తు తెలియని మహిళ మృతి యొక్క పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.మృతిని వయస్సు 30 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండొచ్చని తెలిపారు.చేజర్ల ఏఎస్ఐ నాగరాజు ఎస్ఐ సైదులతో పాటు ఉన్నారు.

ఎంపీ కేశినేని చిన్ని చేతుల మీదుగా టిడిపి పార్టీ సభ్యులు స్వీకరించిన కాంతారావు సలోమి..

విజయవాడ పశ్చిమ నవంబర్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి) విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్లలో పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని చేతుల మీదగా తెలుగుదేశం పార్టీ నాయకులు పువ్వుల కాంతారావు, పువ్వుల లక్ష్మీ సలోమి పార్టీ సభ్యతలు తీసుకున్నారు.. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు పువ్వుల కాంతారావు మాట్లాడుతూ మన డైనమిక్ లీడర్ ఎన్టీఆర్ జిల్లా అంతట ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందించిన ప్రజా నాయకుడు ఎంపి కేశినేని చిన్ని డివిజన్ పర్యటన భాగంగా తన ఇంటికి వచ్చిన సందర్భంగా వారి చేతుల మీదుగా టిడిపి సభ్యత్వ నమోదు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా 43 డివిజన్లో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయినా మాదాల తిరుపతిరావు కుటుంబ సభ్యులు అందరు కూడా ఇకమీదట తెలుగుదేశంలో పార్టీతో పాటు కూటమి ప్రభుత్వం నాయకత్వం కి పనిచేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పువ్వుల సలోమి దంపతులతో పాటు స్థానిక కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగులచవితి సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీపీ రామిశెట్టి.

ముదినేపల్లి నవంబర్ 5 (వార్తా ప్రభ) ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ముదినేపల్లి మండలం,గురజ గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర నాగేంద్ర స్వామిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకున్నారు.అనంతరం పుట్టలో పాలు పోసి ప్రజలందరికీ నాగులచవితి శుభాకాంక్షలు తెలియజేశారు.రేపు ఉదయం 11:00 గంటల నుంచి స్వామివారి ఆలయ ప్రాంగణంలో మహా గొప్ప అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుంది.కావున భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ,వైస్ ఎంపీపీ రాచురి రాధ, గణేష్, రాష్ట్ర బీసీ నాయకులు కోమటి విష్ణువర్ధన్, మరీదు వసంతరావు, పుట్టి సుబ్బారావు, అనగాని రామకృష్ణ,మర్రివాడ సుధాకర్ రెడ్డి,పెయ్యేరు వైస్ సర్పంచ్ దివి సతీష్, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

మాతృమూర్తి

మొదటి గురువు మాతృమూర్తి
జగతిలోన గొప్ప స్ఫూర్తి
మరుపురాని సేవలతో
ఆర్జించును ఆమె కీర్తి
కుటుంబాన వెలుగు జ్యోతి
బిడ్డలకు చెప్పును నీతి
సృష్టికామె ఆధారము
సహకరించును ఈ రీతి
అమ్మ మాట నవనీతము
మధురమైన సంగీతము
దివిలోని పారిజాతము
భువిలోన ఆమె హృదయము
చమురు లేని ప్రమిద సమము
నీరు లేని జలాశయము
అమ్మ గనుక లేకుంటే
అంతా అతలాకుతలము
భగవంతుని బహుమానము
మాతృమూర్తి అపురూపము
క్రొవ్వొత్తి వోలె త్యాగము
అక్షరాల నిజము! నిజము!!
కుటుంబాన్ని దిద్దుతుంది
మమకారం పంచుతుంది
గుండెల్లో పెట్టుకుని
సమానంగా చూస్తుంది
సదన కోవెలలో దేవత
నిర్వర్తించును బాధ్యత
ఆరాధింప అమెకుంది
వంద శాతము అర్హత
మాతృమూర్తి లేని చోటు
ఎవరూ ఊహించలేరు
ఆమె లేక పెద్ద లోటు
ఆ స్థానము పూడ్చలేరు

-గద్వాల సోమన్న,
9966414580

తెలుగుగంగ కాలువలో దూకి 16 ఏళ్ల బాలిక మృతి

కలువాయి నవంబరు 05 (వార్తా ప్రభ) మండలంలో దళిత వాడకు చెందిన గోవిందు బాలాజీ కుమారిల కుమార్తె నిస్సీ ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం చదువుతుంది.నిస్సీ ఆదివారం సాయంత్రం ఇంట్లో అలిగి స్కూటి వేసుకుని వెళ్లిపోయింది.తిరిగి ఇంటికి రాలేదు.ఆమె కోసం కుటుంబ సభ్యులు వెతకగా ఆమె వేసుకెళ్లిన స్కూటి వెంకటరామ రాజుపేట సమీపం లోని తెలుగుగంగా కాలువ దగ్గర వుండటంతో ఆమె తెలుగుగంగ కాలువ లోపడి ఆత్మహత్య చేసుకున్నదని అనుమానంతో వారి కుటుంబ సభ్యులు కలువాయి పోలిస్ స్టేషన్ లో కేసు నమోదు చేయటంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మంగళ వారం కలువాయి చెరువులో ఆమె శవమై తేలింది. ఈ ఘటనపై కలువాయి ఎస్ఐ సుమన్ కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముసాయిదా అభివృద్ధి ప్రణాళికను తయారు చెయ్యాలి- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం నవంబర్ 5 : (వార్తాప్రభ ప్రతినిధి)గ్రామ పంచాయ తీల అభివృద్ధి కోసం ప్రణాళికలు పక్కాగా రూపొందించేందుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శిక్షణార్థులకు పిలుపుని చ్చారు..మంగళవారం ఉదయం నగరంలోని జెడ్పీ మీటింగ్ హాలులో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారుచేయుటపై జడ్పీ ఆధ్వర్యంలో టీ.ఓ.టి.లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శిక్షణార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్యము, వీధి దీపాలు, మంచినీటి సరఫరా, రహదారులు, కల్వర్టులు, వంతెనలు ఏర్పాట్లు, ఆరోగ్యం, విద్య, సంక్షేమం, వ్యవసాయం తదితర కార్యక్రమాలను క్షుణ్ణంగా గమనించి ప్రజలకు ఏమేమి అవసరాలు ఉన్నాయో వాటికి సంబంధించి పక్కాగా ముసాయిదా అభివృద్ధి ప్రణాళికను తయారు చేయాల్సి ఉందన్నారు. ఒక షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించి ప్రజల అవసరాలను గుర్తించాలన్నారు. ప్రతి కార్యక్రమాన్ని నాణ్యత ప్రమాణాలతో అర్థం చేసుకొని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమస్యల పరిష్కారానికి ఒక దిక్సూచి లాగా పనిచేసే విధంగా రూపొందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, 15 ఆర్థిక సంఘం నిధులు వాటి వినియోగంపై అవగాహన పెంపొందించుకుని ప్రణాళికలు తయారు చేయాలన్నారు.ఇందులో సర్పంచులు, వార్డు సభ్యులు తదితర ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములను చేసివారికి కూడా అవగాహన కల్పించాలన్నారు. మొవ్వ ఈవో పి ఆర్ డి శ్రీ కృష్ణ పరమాత్మ ఎంపీడీవోలు, ఈవోపీఆర్ఆర్డీలు, డి ఎల్ డి వో లు, డి ఎల్ పి ఓ లు గ్రామపంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉపకార నిర్వహణ అధికారి ఆనందకుమార్, విజయవాడ ఎస్.ఐ.ఆర్.డి. సంయుక్త సంచాలకులు శ్రీదేవి పాల్గొన్నారు.

అవినాష్ కు వైఎస్ఆర్సిపి నాయకుల సత్కారం

ఇబ్రహీంపట్నం నవంబర్ 05(వార్తా ప్రభ ప్రతినిధి):- వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నియామకమైన దేవినేని అవినాష్ ను మంగళవారం నాడు కొండపల్లి మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి నాయకులు మర్యాదపూర్వకంగా ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆయన సాధ్యంలో పార్టీ పూర్వ వైభవంలోకి రావాలని, వైఎస్ఆర్సిపి ప్రతి కార్యకర్తకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు మిక్కిలి శరభయ్య,బేగ్, పచిగోళ్ళ పండు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

మూలపాడు పాఠశాలలో ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ ను మంజూరు చేయాలి

ఇబ్రహీంపట్నం నవంబర్ 05(వార్తా ప్రభ ప్రతినిధి):- మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉర్దూ ప్రథమ భాష బోధించుటకు ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడి స్థానం భర్తీ చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కు స్థానిక ముస్లింలు వినతిపత్రం సమర్పించారు. ప్రాథమిక విద్యను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కాచవరం లో 1 నుండి 5వ తరగతి వరకు ప్రథమ భాష ఉర్దూ అనంతరం పై తరగతులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలపాడు కు వెళ్తే అక్కడ ఉర్దూ ప్రథమ భాష బోధించుటకు ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు లేకపోవటంతో ముస్లిం మైనార్టీ విద్యార్థులు ఉర్దూ భాష కు దూరం అవుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. జిల్లాలోని ఇతర వివిధ ప్రాంతాలలో ఉర్దూ భాష కోసం ఉపాధ్యాయుని కేటాయించాలని మండల పరిధిలో లేకపోవటం బాధాకరమన్నారు .సాచార్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లిం మైనార్టీ విద్యార్థులు విద్యలో చాలా వెనుకబడి ఉన్నారని,వెనుకబడిన ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ఉర్దూ భాష చదువుకుటకు అవకాశం కల్పిస్తే భవిష్యత్తులో వారి యొక్క జీవనశైలి జీవన స్థితిగతులు మారుతాయి తల్లిదండ్రులు కోరారు. అధికారులు స్పందించి ఉర్దూ భాష బోధించుటకు స్కూల్ అసిస్టెంట్ పోస్టును మంజూరు చేయవలసిందిగా కోరినారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగుల మీరా,షేక్ వలి,ఖాజా పటాన్, షరీఫ్,రహమతుల్లా మరియు విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి పర్వదినం

కలెక్టర్ నివాస ప్రాంగణంలో ప్రత్యేక పూజలు

మచిలీపట్నం నవంబర్ 5 : (వార్తాప్రభ ప్రతినిధి)మచిలీపట్నం కార్తీక మాసం నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలో భక్తులు నాగేంద్ర స్వామి ఆలయం లోని పుట్టలో పాలు పోసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం భక్తులు అభ్యంగన స్నానం ఆచరించి నూతన దస్తులతో పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రసిద్ధ నాగేంద్ర స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.బ్రిటిష్ కాలం నుండి కలెక్టర్ నివాసంలోని ఓ పురాతన వేప చెట్టుకి భక్తులు పూజలు నిర్వహించారు. కొన్ని సంవత్సరాల నుండి కలెక్టర్ నివాసంలో ఉన్న మహిమగల పుట్టలో పాలు పోసి భక్తులు మొక్కులు చెల్లించారు. భక్తులు ప్రతి సంవత్సరం ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా వసతులను ఏర్పాటు చేశారు. కలెక్టర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

ప్రజలపై విద్యుత్ భారం మోపొద్దు

- ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి
- సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విజయవాడ పశ్చిమ నవంబర్ 5(వార్తా ప్రభ ప్రతినిధి) ప్రజల పై విద్యుత్ భారం మోపవద్దని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం విజయవాడ వన్ టౌన్ లోని గాంధీహిల్ కొత్తపేట సబ్ స్టేషన్ వద్ద జరిగిన నిరసన ధర్నాలో కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలపై ఇటీవల వేసిన 6,072 కోట్ల ట్రూ అప్ భారంలి ఇంకా అమలులోకి రాకముందే అంతకు రెట్టింపు భారాన్ని అదనంగా ప్రజలపై మోపటం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీల భారం తగ్గిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం మాట తప్పిందని, ప్రజలను మోసగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని, సర్దుబాటు చార్జీల బాదుడును అపాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ భారాలు ఎలా మోపుతుందో వివరిస్తూ కరెంట్ తీగ తో ఉరేసుకుని వినూత్న ప్రదర్శన నిర్వహించారు.మొత్తం రూ.17 వేల కోట్ల భారం ప్రజల పై మోపేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందన్నారు.ఈ భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. 2022-23 వాడుకున్న విద్యుత్ ను ఆనాటికి ఇంధనపు చార్జీలు నేడు వేసి ప్రజలకు కూటమి ప్రభుత్వం కరెంట్ షాక్ ఇస్తుందన్నారు. ప్రభుత్వ కరెంట్ ప్లాంట్ జెన్కో నుండి విద్యుత్ ఇస్తే తక్కువ ధరకు, నాణ్యమైన కరెంట్ అందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధిక ధరలకు మార్కెట్ లో కరెంట్ కొనుగోలు చేస్తుందన్నారు. దాని వలన ప్రజల పై భారం పడుతుందని తెలిపారు. ఈ భారల పై ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, బాధ్యత కూడా వహించాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నిలుపుకోవాలని చెప్పారు. అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో పాటు అన్ని రకాల పన్నులు పెరిగియన్నారు. దీంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.విద్యుత్ సర్దుబాటు చార్జీలు ఉపసంహరించుకోవాలి, వచ్చేటటువంటి భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ స్టేషన్ వద్ద సిపిఐ విద్యుత్ చార్జీల పై ఆందోళనలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల పై కోట్ల భారాన్ని అపాలన్నారు. లేని పక్షంలో సిపిఐ పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణా రావు, కార్యవర్గ సభ్యులు,మాజీ కార్పొరేటర్ డి వి రమణ బాబు, సింగ రాజు సాంబ శివ రావు,ఏ ఐ వై ఎఫ్ నగర అధ్యక్షులు కంచర్ల భార్గవ్, డివిజన్ కార్యదర్శులు పైడి కత్తుల రాము, మురుగేషన్ రాము ,ఆకుల ఏసు, బోరా రామ కృష్ణ, స్థానిక నాయకులు తిప్పాబత్తుల వెంకటేశ్వరరావు,మారుతీరావు,ఏ సూరిబాబు, బాపన పల్లి రవి,ఆర్ గురున్నాదం, మోకా దుర్గారావు, చిన్నారావు, సిద్ధిక్, ఎస్ కెభాషా,దేవరాజ్,మహిళా సామ్య నాయకులు బంకా ఝాన్సీ లక్ష్మి, దుర్గాశి రమణమ్మ, చింతాడ పార్వతి, కొట్టు విజయలక్ష్మీ, అప్పాయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

మందు ప్రియులకు జాస్తి విధించిన జడ్జి.

చోదకులు మద్యము సేవించి వాహనం నడిపితే జీవితం గోలిమారే...

గుంటూరు నవంబర్ 5 (వార్తాప్రభ ప్రతినిధి) :- గుంటూరు జిల్లా ఎస్పీ యస్. సతీష్ కుమార్ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆజ్ఞప్తి మేరకు గుంటూరు అర్బన్ ట్రాఫిక్ డి.యస్.పి యం.రమేష్ మార్గదర్శకంలో వెస్ట్ డివిజన్ ట్రాఫిక్ సి.ఐ సి.హెచ్.సింగయ్య నేతృత్వంలో తన సిబ్బందితో కలిసి గట్టి నిఘాతో మాటువేసి డ్రంకన్ డ్రైవ్ విధులను నిర్వహిస్తున్న పిరియడ్ నందు మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఇరువురు మందుబాబులను గుర్తించి అదుపులోకి తీసుకుని వారిని గుంటూరు పట్టణంలో గల ఐదోవ అదనపు జూనియర్ సివిల్ కోర్టులో హాజరు పరచగా గౌరవ న్యాయాధిపతిరాలు కె.లత డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరు కైపు పరులకు ఐదు రోజుల పాటు కారాగార బంధీలో నిర్భందించేటట్లు తీర్పు చెప్పారని వెస్ట్ ట్రాఫిక్ సి.ఐ సి.హెచ్. సింగయ్య తెలిపారు. ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ఆయా ద్విచక్ర వాహనాలను నడిపే వారు అత్యుత్సాహంతో మద్యం సేవించి వాహనం నడిపి లేనిపోని పెడని నెత్తిన పెట్టుకొని మీ మీ ఉజ్వల భవిష్యత్తును గంగ పాల్చేసుకోవద్దని కోరారు.

సంగం పి.హెచ్.సి ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ పెంచలయ్య

సంగం, నవంబర్ 05 (వార్తప్రభ): శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం పి హెచ్ సి ను జిల్లా వైద్యాధికారి పెంచలయ్య సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. గ్రామాలలో ఫీవర్ సర్వే నిర్వహించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండి. నివాసాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా లో విష జ్వరాల పై సిబ్బందిని అప్రమత్తం చేసి నివారణా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వర్షాకాలం నేపథ్యం లో ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. నివాసాల మధ్య నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. వైద్య సిబ్బంది సూచించిన సలహాలు పాటించి అందరూ ఆరోగ్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నాగుల చవితి పూజా కార్యక్రమాలు

సంగం, నవంబర్ 05 (వార్తప్రభ): శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం మండలం కోలగట్ల గ్రామంలోని నాగార్పమ్మ ఆలయంలో భక్తులు నాగుల చవితి పూజలు వైభవంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో ఉన్న పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్ట చుట్టూ దారం చుట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది.

సంగం మండల కేంద్రంలో.....సంగమేశ్వరాలయంలో నాగుల చవితి సందర్భంగా భక్తులు నాగ శిలల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగశిలల కు పాలతో అభిషేకం నిర్వహించి. శిలల వద్ద ఉన్న చెట్టుకు దారం కట్టి మొక్కుకున్నారు.అనంతరం సజ్జలు, పిండి ప్రసాదంగా పంచి పెట్టారు.

సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు...

కూకట్ పల్లి,నవంబర్5 (వార్తాప్రభ):జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ ని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం వివేకానంద నగర్డివిజన్ పరిధిలో రాత్రి సమయంలో కొంతమంది యువకులు తిరుగుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. అంతేకాకుండా కాలనీవాళ్లు కాకుండా వేరే కాలనీకి చెందిన యువకులు వచ్చి రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారని అట్లాంటి వారికి పెట్రోలింగ్ పోలీసులు ద్వారా గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి వినని యెడల యాక్షన్ తీసుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని రంగారావు కోరారు

మధ్యాహ్న భోజనం నాణ్యతను పెంచాలి

- ఇబ్రహీంపట్నం ఎంఈవో - 2 రత్న శ్యామ్ బాబు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి):- మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పెంచాలని మండల విద్యాశాఖ అధికారి - 2 పి.రత్న శ్యామ్ బాబు తెలిపారు.కొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పులిహోర, ఉడికించిన కోడిగుడ్ల నాణ్యతను రుచి చూశారు. భోజనం నాణ్యత ఎలా ఉంటుందో విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. కోంత మంది విద్యార్థినులు మధ్యాహ్న భోజనం తినడం లేదని గ్రహించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యం వల్ల విద్యార్థినులు మధ్యాహ్న భోజనం తినకుండా ఇంటి నుంచి తెచ్చుకుంటున్నారని గుర్తించారు. మిడ్ డే మీల్స్ రికార్డును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ భోజనం, కూరలు రుచికరంగా వండాలన్నారు. 80 శాతం పైగా విద్యార్థినులు భోజనం చేసేలా నాణ్యతను, పరిమాణాన్ని పెంచాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. రుచికరంగా ఉంటేనే మధ్యాహ్న భోజనం తినే విద్యార్థినుల సంఖ్య పెరుగుతుందన్నారు. పరిమాణం తగ్గకుండా ప్రతిరోజూ పర్యవేక్షించాలని హెచ్ఎం బి.పద్మలతను ఆదేశించారు.

మైదానంలో పిచ్చి మొక్కలు తొలగించండిమైదానంలో పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లను వెంటనే తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఎంఈవో - 2 శ్యామ్ బాబు హెచ్ఎంను ఆదేశించారు. ఇందుకోసం నిధులు విడుదలయ్యాయని, వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. పిచ్చిమొక్కలు, చెట్లు గుబురుగా పెరగడం వల్ల పాములు వస్తున్నాయని అందిన ఫిర్యాదు మేరకు ఆయన స్పందించారు. అలాగే విద్యార్థినుల మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కల్పించి, శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

సిఐ కి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన పిడికిడి గోపాల్ చౌదరి

కూకట్ పల్లి, నవంబర్5 (వార్తాప్రభ):కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి తరపున కెపిహెచ్బి సిఐ వెంకటేశ్వర రావుకి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడికిడి గోపాల్ చౌదరి దీపావళి శుభాకాంక్షలు తెలియ చేశారు. అనంతరం శాలువాతో సత్కరి ంచి పూల బొకే అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శేషగిరి నాయుడు శ్రీధర్ చారి తదితరులు పాల్గొన్నారు.

కడప అభివృద్ధికి ఐక్యంగా పనిచేద్దాం

- **కూటమి నేతలకు ఇన్చార్జి మంత్రి సవిత పిలుపు**
- **కాలరెగరేసేలా సంక్షేమ పథకాలు అమలు**
- **అర్హులకు పథకాలు అందేలా కూటమి నేతలు కృషి చేయాలి.**
- **తొలిసారి జిల్లాకు వచ్చిన మంత్రి సవితకు తెలుగు తమ్ముళ్ల ఘన స్వాగతం**

(సి.రాజా రెడ్డి)

కడప నవంబర్ 5: జగన్మోహన్ రెడ్డి పాలనను ఐక్యంగా పోరాడి చమరగీతం పాడామని, అదే స్ఫూర్తితో, సమన్వయంతో కడప జిల్లా అభివృద్ధికి కృషిచేద్దామని కూటమి నేతలకు జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. ఇన్చార్జి మంత్రి హోదాలో కడప జిల్లాలో మంత్రి సవిత తొలిసారిగా పర్యటించారు. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో మంత్రి సమన్వయ సమావేశం నిర్వహించారు. గడచిన కూటమి గెలుపు కోసం ఐక్యంగా పనిచేసిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రజా సంక్షేమానికి సమన్వయంతో పనిచేద్దామని పిలుపునిచ్చారు. కడప ఇన్చార్జి మంత్రిగా పనిచేసే అవకాశం సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ కల్పించారన్నారు. జిల్లాలో ఇప్పటికే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇకపై జిల్లా పర్యటనకు తరుచూ రానున్నట్లు తెలిపారు. ప్రతి సమావేశంలో రెండు నియోజక వర్గాలక సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎప్పుడు ఫోన్ చేసినా అందుబాటులో ఉంటానని, జిల్లాలో కూటమిని మరింత బలోపేతం చేద్దామని తెలిపారు.

కాలరేగరేసేలా పథకాలు అమలు...సమన్వనయ భేటీ సందర్భంగా టీడీపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులతో పాటు బీజేపీ, జనసేన నాయకులతోనూ మంత్రి సవిత భేటీ అయ్యారు. అనంతరం ముఖాముఖిగా కూడా సమావేశమయ్యారు. నియోజక వర్గాల వారీగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2019-24లో జగన్ అరాచక పాలనపై కూటమి నాయకులు సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. గత ప్రభుత్వ అసమర్థ, అరాచక నిర్ణయాలపై అలుపెరగని పోరాటం చేసి, జగన్మోహన్ రెడ్డి పాలనకు చమరగీతం పాడామన్నారు. ఇదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎన్టీయే ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. మెగా డీఎస్సీ నిర్వహణతో పాటు అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు బాధ్యతలు చేపట్టగానే తొలి సంతకంతో సీఎం చంద్రబాబు ఎన్నికల హామీల అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల ఆస్తులు కొల్లగట్టడానికి గత ప్రభుత్వం తీసుకొచ్చిన రాక్షస చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టును సీఎం చంద్రబాబు రద్దు చేశారన్నారు. ఉచిత ఇసుక పథకాన్ని, మహిళలకు ఏడాదికి 3 సిలిండర్లు అందజేసే పథకాలను ప్రారంభించామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, ఏప్రిల్ నుంచే వృద్ధులకు, వితంతువులకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెన్షన్లను సీఎం చంద్రబాబు పెంచారన్నారు. అర్చకుల గౌరవ వేతనాలను సైతం రూ.7వేలకు, దూపదీప నైవేద్యాలకు మరో రూ.3 వేలు అందజేస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా నిరుద్యోగ వేద పండితులకు నెలకు రూ.3 వేలు సంభావనా రూపంలో నిరుద్యోగ భృతి అందజేయాలని కూడా ఇటీవల జీవో జారీ చేశారన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు కాలరు ఎగరేసేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. అర్హులందరికీ పై పథకాలు వర్తించేలా సమన్వయంతో కూటమి నాయకులు కలిసి పనిచేయాలని మంత్రి సవిత సూచించారు.

మంత్రి దృష్టికి సమస్యలు చిట్టా...గత అయిదేళ్లలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి జైల్లో పెట్టడంతో పాటు రౌటీ షీట్లను సైతం తెరిచారని మంతి సవిత తెలిపారు. తనపైనా తప్పుడు కేసుల బనాయించి రాజకీయ వేధింపులకు పాల్పడ్డారన్నారు.అనంతరం జిల్లాలో పలు సమస్యలను మంత్రి సవిత దృష్టికి టీడీపీ ఎమ్మెల్యేలు తీసుకొచ్చారు. సీనియర్ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ, ప్రొద్దుటూరులో చేనేతల పేరుతో బోగస్ పెన్షన్లు తీసుకుంటున్నారని, వాటిని తొలగించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బీటెక్ రవి మాట్లాడుతూ, జిల్లాలో కస్తూర్బా విద్యాలయాల్లో ఇటీవల చేపట్టిన నియమకాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించారని తెలిపారు. టీడీపీ నాయకుడు రితీశ్ మాట్లాడుతూ, 2014-19లో నీరు-చెట్టు, ఉపాధి హామీ పథకం చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని కోరారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, రౌటీ షీట్లు తెరిచారని, వాటిని తొలగించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, మాధవీరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, టీడీపీ నాయకులు నర్సింహులు, రోశన్న, బుబేశ్ రెడ్డి, పుల్లయ్య, మడక చక్రధర్, జనసేన జిల్లా అధ్యక్షుడు సుంకర శ్రీనివాసులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇన్చార్జి మంత్రిగా సవిత బాధ్యతల స్వీకరణఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కూటమి నాయకులతో సమావేశం అనంతరం కలెక్టరేట్ చేరుకున్న మంత్రి సవిత ఇన్చార్జి మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డీఆర్సీ సమావేశంలో పాల్గొన్నారు ఇన్చార్జి మంత్రి సవితకు ఘన స్వాగతం పలికినశాసనభ్యులు,పుట్టసుదాకార్ యాదవ్, వరదరాజుల రెడ్డి, మాధవి రెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి,తదితర తెలుగు దేశం పార్టీ నాయకులు, ఇంచార్జీ కలెక్టర్ శ్రీమతి అదితి, ఎస్పీ హర్షవర్ధన్ రాజు,పుష్ప గుచ్చాలతో మంత్రి సవితాకు స్వాగతం పలికారు.పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

సిపిఐ పార్టీ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి

పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి" సి పి ఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి

అడ్డగూడూర్: నవంబర్ 5 (వార్త ప్రభ) మంగళవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో సి పి ఐ మండలకౌన్సిల్ సమావేశంలో సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 26 ,1925 సంవత్సరంలో కాన్పూర్ నగరంలో పార్టీ ఆవిర్భావం జరిగింది. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ,తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న పార్టీ, తెలంగాణ సాయుధ రైతాంగం పోరాటానికి నాయకత్వం వహించి భూస్వాముల గుండెల్లో గుబులు పుట్టించి అడ్డగూడూరు మండలంలో లో 600 ఎకరాల భూమిని పేదలకు పంపిణీలో కీలకపాత్ర పోషించిన పార్టీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి అధికారంలోకి రావడానికి పాటుపండింది రాష్ట్ర ప్రభుత్వానికి హమీలు అమలులో నిర్మాణాత్మక చూచనలు సలహాలు చేస్తూనే మంచిచేస్తే చెడుచేస్తే చెడు అని ప్రశ్నిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బి సి కులగణకు ,ఎస్సీ వర్గికరణకు సి పి ఐ పార్టీ మద్దతుగా ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వంద సంవత్సరాల సి పి ఐ ఆవిర్భావం దినోత్సవం డిసెంబర్ 30 న ఉమ్మడి నల్లగొండ జిల్లాకేంద్రంలో జరిగే ఆవిర్భావ దినోత్సవ సభకు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మండల కార్యదర్శి చెడే భిక్షం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా రాములు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెడిపల్లి రవీందర్ వివిధ గ్రామ శాఖ కార్యదర్శులు నాగిరెడ్డి బెల్లి శ్రీకాంత్ బనగా సుదర్శన్ రెడ్డి గూడెల్లి యాదయ్య యాట రామచంద్రం రేకల శ్రీనివాస్ కందుకూరి వెంకన్న గొలుసుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

స్వయం సహాయక సంఘ సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి

- మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ నారాయణ

ఇబ్రహీంపట్నం, నవంబర్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి):- ప్రతిఒక్క స్వయం సహాయక సంఘ సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ప్రాజెక్టు డైరెక్టర్ పి.నారాయణ అన్నారు. కొండపల్లి పట్టణ పరిధిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మెప్మా ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్ లకు ఎస్ హెచ్ జీ ప్రొఫైలింగ్ యాప్ పై మంగళవారం ఒకరోజు శిక్షణ తరగతి నిర్వహించారు. డ్వాక్రా గ్రూపులకు సంబంధించిన సంఘ పరమైన సమాచారం, వ్యక్తిగత సమాచారం యాప్ లో ఎలా పొందుపరచాలో తెలియజేశారు. పలువురి ఆర్పీల సందేహాలను నివృత్తి చేశారు. స్వయం సహాయక సంఘంలో కొనసాగుతున్న సభ్యులకు రాబోయే రోజుల్లో ఏమి అవసరమో వాటిని గుర్తించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేట, తిరువూరు, నందిగామ, కొండపల్లి మున్సిపాలిటీలకు చెందిన ఆర్పీలు హాజరయ్యారు. డీపీఎంయూ సిబ్బంది, కొండపల్లి మున్సిపాలిటీ సీఎంఎం పి.వి.శ్రీధర్, సీవో వెంకయ్య, నరసమ్మ, టీఎల్ఎఫ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరమ్మ, హసీనా, సెక్రటరీ నజీమున్ తదితరులు పాల్గొన్నారు.

చెరుకూరు గ్రామంలో అఖిల భారత యాదవ మహాసభ సమావేశం.

బాపట్ల నవంబర్ 5 : (వార్తాప్రభ ప్రతినిధి) గుంటూరు జోన్, బాపట్ల జిల్లా, చెరుకూరు గ్రామంలో అఖిల భారత యాదవ మహాసభ క్లస్టర్ సమావేశం ఏర్పాటు చేయటం జరిగినది. బాపట్ల జిల్లా అధ్యక్షులు తాడిబో యిన లక్ష్మీప్రసాద్ యాదవ్, రాష్ట్ర యువజన విభాగ నాయకులు యర్రాకుల శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జోన్ ఉపాధ్యక్షులు, చీరాల నియోజకవర్గ అధ్యక్షులు చిమట నారాయణస్వామి యాదవ్, బాపట్ల జిల్లా మహిళ నాయకులు మద్దిన రాధాదేవి యాదవ్ చెరుకూరు, కొత్తపాలెం గ్రామ యాదవ సభ్యులు కొమ్మన బోయిన శ్రీనివాస్ యాదవ్, వాసు యాదవ్ మరి కొంతమంది యాదవ సోదరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఉచిత ల్యూసిడా హ్యాండ్ రైటింగ్ శిక్షణకు విశేష స్పందన

జగద్గిరిగుట్ట నవంబర్ 5 (వార్తాప్రభ) : జగద్గిరి గుట్ట డివిజన్ జగద్గిరి నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో మంగళ వారం జీతెందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఉచిత చేతి రాత శిక్షణకు విశేష స్పందన లభించింది. ఈ శిక్షణా కార్యక్రమంలో 56 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారం రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులు నేర్చున్న మెలుకువలతో మెరుగైన ఫలితాలను సాధించవచ్చు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రబోస్ రెడ్డి అన్నారు. శిక్షణా కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉచితంగా చేతిరాత శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్న జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ వంపు. మల్లేష్ కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లాలో రహదారుల గుంతలు పూడ్చే పనులు వేగవంతం చేయాలి

పనుల నాణ్యతలో రాజీ పడవద్దు-కలెక్టర్

మచిలీపట్నం నవంబర్ 5 : (వార్తాప్రభ ప్రతినిధి)రాష్ట్రంలో గుంతలు లేని రహదారుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్లో ఆర్ అండ్ బి అధికారులు, గుత్తేదారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో రహదారుల గుంతలు పూడ్చే కార్యక్రమం గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారుల గుంతలు పూడ్చే కార్యక్రమం వేగవంతం చేయాలని, పనులు సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. పనులు చేసిన గుత్తేదారులకు బిల్లులు త్వరగా వచ్చేలా కృషి చేస్తామన్నారు. అధికారులు కూడా గుత్తేదారుల బిల్లులు ఆపవద్దని సూచించారు. గుత్తేదారులకు బిల్లులు చెల్లింపుల్లో సి ఎఫ్ ఎం ఎస్ సమస్యలు వస్తే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. బిల్లుల కోసం కాంట్రాక్టర్లను అధికారుల చుట్టూ తిప్పుకోవద్దని, పనులకు సంబంధించిన అగ్రిమెంట్ నిబంధనల మేరకు నాణ్యతగా పనులు చేయాలని, పనుల నాణ్యతలో రాజీ పడవద్దని కలెక్టర్ సూచించారు. జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్ లోకేష్ డీఈలు ఎస్. సంగీత, డి. బలరాం, ఎం. రమేష్, పలువురు గుత్తేదారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగేంద్రుడికి పూజలు

అనుమసముద్రంపేట నవంబర్ 5 (వార్తాప్రభ) మండలంలోని గ్రామాల్లో నాగులచవితి పండుగను భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.అన్ని గ్రామాల్లో నాగుల చవితి పండుగ సందడి కనిపించింది.ప్రతి ఏడాది దీపావళి తర్వాత ఐదవ రోజున వచ్చేది నాగుల చవితి.ఈ నాగుల చవితి పండగను భక్తులు వారి బంధువులు అందరూ తమ పంట పొలాల్లో ఉన్న పుట్ట దగ్గరికి వెళ్లి నాగేంద్రుడికి పూజలు చేసి పాలు పోసి తమ కోర్కెలు తీర్చాలని నాగేంద్రుడుకి పూజలు చేశారు. ఈ సందర్భంగా అక్కడే పొంగళ్ళు చేసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

50 మద్యం సీసాలను స్వాధీన పరుచుకుని ఇద్దరిపై కేసులు నమోదు

నూజివీడు,నవంబర్ 5 (వార్తాప్రభ) : నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఏలూరు నాగ ప్రభు కుమార్ వారి ఆదేశాల మేరకు జరిపిన దాడులలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న ముసునూరు మండలం బలివే గ్రామానికి చెందిన చిల్లిముంత సీతారామయ్య తండ్రి లక్ష్మయ్య వద్ద 15 మద్యం సీసాలను స్వాధీన పరుచుకుని అనంతరం ముసునూరు మండలం యల్లాపురం గ్రామమునకు చెందిన వీరంకి నాగరాజు తండ్రి గోపయ్య వద్ద 50 మద్యం సీసాలను స్వాధీన పరుచుకుని ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య తెలిపినారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అయిన వై.వి.ఎస్.ఎన్. ఫణి కుమార్ మరియు నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ.మస్తానయ్య మరియు సిబ్బందితో పాల్గొన్నారు. నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు ముసునూరు చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన, నాటు సారాయి తయారుచేసిన, అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం సప్లై చేసే బెల్లం వ్యాపారుల పైన మరియు నాటు సారాయి తయారీకి ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులను నమోదు చేస్తామని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ. మస్తానయ్య హెచ్చరించినారు.

గోల్డ్ ప్రిన్స్ చలమలశెట్టి కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

మచిలీపట్నం,నవంబర్ 5 (వార్తాప్రభ) : ఏ వ్యాపారానికైనా నీతి నిజాయితీ, నమ్మకం ఎంతో ముఖ్యం. అలా వ్యాపారం చేసేవారు ఎవరైనా అనతి కాలంలోనే విజయం సాధిస్తారు. అటువంటి వారి జీవితాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తాయి. కృష్ణాజిల్లా ప్రధాన కేంద్రమైన మచిలీపట్నంలోనే కాకుండా జిల్లాలోనే గోల్డ్ ప్రిన్స్ నరసింహారావు అంటే తెలియని వారు ఎవ్వరూ ఉండరు. 'గోల్డ్ ప్రిన్స్' ని ఇంటిపేరుగా గుర్తింపు పొంది గోల్డ్ ప్రిన్స్ నరసింహారావుగా అందరూ ఆప్యాయంగా పిలిచే ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని ఎందరో శుభాకాంక్షలు తెలిపారు. సంపాదన ఒక్కటే ధ్యేయంగా కాకుండా సంపాదించిన దాంట్లో నిస్సహాయులకు సహాయం అందిస్తున్నారు. ముఖ్యంగా రోల్డ్ గోల్డ్ పరిశ్రమను నమ్ముకుని, ఆ పరిశ్రమలోనే తన నిజాయితీతో ఖాతాదారులను ఆకట్టుకుని ఇంతింతై... వటుడింతై అన్న చందాన వ్యాపారాన్ని అభివృద్ధి చేసి వందలాదిమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. రాజకీయాల పట్ల ఆసక్తి లేకపోయినా గోల్డ్ ప్రిన్స్ నరసింహారావును ప్రభుత్వ పరంగా పదవులు ఇచ్చి ఆయన సేవలను వినియోగించుకోవాలని చూసిన రాజకీయ పార్టీల నాయకుల సూచనలను సున్నితంగా తిరస్కరించారు. సేవాతత్పరులు మచిలీపట్నం లైన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు విజయవాడకు వెళ్లే దారిలో గూడూరు దగ్గర జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహం 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన దేశభక్తి గల గోల్డ్ ప్రిన్స్ చలమల శెట్టి నరసింహారావు జన్మదినం పురస్కరించుకుని పుర ప్రముఖులు, సన్నిహితులు, అభిమానులు, బంధువులు అభినందనలు తెలిపి మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

ఆధార్ సేవలు ఇక అందని ద్రాక్షేనా ?

విస్సన్నపేట,నవంబర్ 5 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఆధార్ సెంటర్ లు తెర మరుగు కావడంతో ప్రజలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. విస్సన్నపేట 4 ,నరసాపురం ఒకటి, పుట్రెల, తాత కుంట్ల గ్రామాలలో గత ప్రభుత్వంలో ఆధార్ సెంటర్ ల లోని సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చి ఆధార్ సేవలను ప్రారంభించడం జరిగింది. గత ప్రభుత్వంలోనే పుట్రెల సచివాలయానికి సంబంధించి సంబంధిత సిబ్బంది లాంగ్ లీవ్ పెట్టడంతో చంద్రుపట్ల సచివాలయానికి సర్వీస్ బదిలీ చేసిన రిజిస్ట్రేషన్ కాకపోవడంతో అక్కడ సేవలు కుంటుపడ్డాయి, విస్సన్నపేట సచివాలయం 4 పరిధిలో ఉద్యోగి ఉన్నంతకాలం కెమెరా పని చేయకపోవడం సంబంధిత ఉద్యోగి కొర్లమండ సచివాలయానికి బదిలీ కావడం జరిగింది, తాత కుంట్ల సచివాలయం ఆధార్ సెంటర్ ఐడి లాప్స్ కావడంతో అక్కడ సేవలు కూడా ఆగిపోయాయి. నరసాపురం సచివాలయానికి సంబంధించి ఇటీవల నూతనంగా ఆధార్ సంబంధిత సాఫ్ట్వేర్ మార్పడంతో మండలంలో పూర్తిగా ఆధార్ సేవలు నిలిచిపోవడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.వైసీపీ ప్రభుత్వ పాలన ముగిసి ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన విజనరీ తెలిసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన రంజక పరిపాలనలో కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఆధార్ సేవలు నిలిచి ఉండటం పట్ల సర్వత్ర ఇక మండలానికి ఆధార్ సేవలు అందని ద్రాక్షేనా అని అనుకుంటున్నారు.

ఇంటిలోనే పాముల పుట్ట తండో తండాలుగా భక్తులు నాగుల చవితి వేడుకలు

హనుమాన్ జంక్షన్,నవంబర్ 5 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ నూజివీడు రోడ్ లోని మహాత్మా గాంధీ నగర్ సమీపంలోని నాగదుర్గా నగర్ లో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తురకా నాగలక్ష్మి ఇంటిలో గత నాలుగు సంవత్సరాల క్రితం పాము పుట్ట పెట్టింది. ఆ నాటి నుండి నాగలక్ష్మి పూజలు చేస్తుంది. పాము కోసం రోజు ఉదయం సాయంత్రం పాలు ఏర్పాటు చేస్తుంటారు. రేకుల షెడ్డు ఇంటికి తాటాకుల తో దడి కట్టుకున్నారు. పేద కుటుంబం. నాగ లక్ష్మికి పూనకం కూడా వస్తుంది. మహత్తర శక్తితో వచ్చిన భక్తులకు శకునాలు కూడా చెపుతుంది. సంవత్సరం పొడుగునా వివిధ గ్రామాల నుంచి భక్తులు వస్తూనే ఉంటారు. నాగుల చవితి కి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి ఇంటిలో ఉన్న పుట్టకు పాలు పోశారు. నాగుల చవితి ని పురస్కరించుకొని. మంగళవారం భక్తుల విరాళాలతో పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు.

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కమ్మ వారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చేయూత

హనుమాన్ జంక్షన్,నవంబర్ 5 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ కు చెందిన కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కండ్రిక కు చెందిన బోయపాటి రమణమ్మ, పరుచూరి సాంబశివరావు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. నేడు పరుచూరి సాంబశివరావు కు 20336 రూపాయలు, బోయపాటి రమణమ్మకు 10336 రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భముగా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సమితి ద్వారా నిరుపేదలకు విద్య వైద్యం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, నిత్యవసర వస్తువులు, కూరగాయలు, మందులు, వృద్ధులకు నూతన వస్త్రాలు, అన్నార్థులకు అన్న ప్రసాదం, పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు పరుచూరి ప్రసాద్, సూర్యదేవర రాధా, కొడాలి స్వాతి, పెమ్మసాని నాగలక్ష్మి, నెల్లూరి పుష్పావతి, కాట్రగడ్డ కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

ఫ్రోజెన్ బాటిల్ శుభారంభం

● ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బి. జె.పీ. నేత రవికుమార్ యాదవ్,బి.సి.నేత భేరి రామచందర్ యాదవ్

హైదరాబాద్, నవంబర్ 5 (వార్తాప్రభ) : గచ్చిబౌలి, డీఎల్ఎఫ్ రోడ్డు, "ఫ్రోజెన్ బాటిల్" షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ మరియు పరిగి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు.. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రవికుమార్ యాదవ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ యువత ఈ విధంగా అభివృద్ధి చెందడం సరైన విధానమని అన్నారు. ధర్మబద్ధంగా ఏ పనినైనా శ్రద్ధతో చేసుకోవాలని ముందుకు సాగాలని, అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలనీ, నేటి యువతకు ఆదర్శంగా బతుకుతాను, తమ సొంత కాలపై తాము నిలబడాలని, వ్యాపార దిశగా అడుగులు వేసి అంచలంచెలుగా ఎదగాలని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ ఫ్రోజెన్ బాటిల్ షాపు ఇంతకింతకు అభివృద్ధి చెందాలని ప్రోప్రైటర్ కు మంచి జరగాలని అన్నారు. వారు వారి కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నందా కుమార్ యాదవ్, బెబ్బులి రాజా, గోకుల్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు నేర్సు శ్రీధర్ యాదవ్, పాములేటి యాదవ్, గంగాల చంద్రశేఖర్ యాదవ్, మరియు స్నేహితులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఎం చంద్రబాబు మాటలు శిరోధార్యం

● నా మేలు కోరి సీఎం హిత బోధ చేశారు

● పనితీరు మెరుగుపరుచుకుంటాను:రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

రామచంద్రపురం,నవంబర్ 5 (వార్తాప్రభ) : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపారమైన అనుభవం ఉన్న మేధావి...గ్రేట్ విజనరీ అని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం,అభివృద్ధి ప్రజలకు చేరేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు తగు సూచనలు సలహాలు ఇస్తుంటారని,ఆ క్రమంలో మంచి చెడు చెప్తారని ఆ మాటలను వక్రీకరించి సాక్షి మీడియా,సోషల్ మీడియాలో సీఎం మాటలు, భావాన్ని వక్రీక రించాయని మంత్రి సుభాష్ తెలిపారు. రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.రెండు రోజుల క్రితం తనపై ట్రోల్ చేసిన విషయమై మంత్రి సుభాష్ స్పందించారు. సీఎం చంద్రబాబు మంచి నాయకులను తయారు చేసే అనుభవసాలి అని ఆయన మాటలు శిరసా వహించి, ముందుకు దూసుకుపోతామన్నారు.నిత్యం అసత్యాలనే ప్రచారం చేసే సాక్షి మీడియా నన్ను ట్రోల్ చేసి 26 శాతం ఉన్న ఓటర్ నమోదు శాతాన్ని 41 శాతానికి పెరిగేలా ప్రచారం చేసి చేసినందుకు ధన్యవాదములు అని మంత్రి సుభాష్ చమత్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు జగన్ ప్రభుత్వం కూటమి ప్రభుత్వంపై నిరాధ ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటుందన్నారుసీఎం చంద్రబాబు నాయుడు తమ వ్యక్తిగత విషయాలు సైతం తెలుసుకుని కుటుంబ పెద్దగా వ్యవహరిస్తారన్నారు. జగన్ ఐతే ఎన్నికల ప్రచారానికి వాడుకుని తల్లిని,చెల్లిని కూడా దూరం పెట్టారని విమర్శించారు.అలాంటి చౌకబారు రాజకీయాలు కూటమి ప్రభుత్వ నాయకులకు తెలియదని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి పెద్ద దిక్కుగా ఉండి మమ్మల్ని ముందుకు తీసుకెళ్లడంలో సీఎం పాత్ర ఎంతో ఉందన్నారు.అలాగే రాష్ట్ర ప్రజల బాగోగులు కూడా చూడగలరనే విశ్వాసంతో కూటమి ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో విజయం అందించారన్నారు. మంత్రులు,ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యాప్తంగా ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని వారికి దిశ నిర్దేశం చేసే పని నిరంతర ప్రక్రియగా సాగుతుంది అన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు మాకు తండ్రి లాంటివారని,పిల్లలు ఏవైనా చిన్నపాటి పొరపాట్లు చేస్తే మందలించే బాధ్యత తండ్రికి ఎలా ఉందో.. మేము ఏమైనా పనిలో వెనుకబడినా .. పొరపాట్లు చేసినా మందలించే హక్కు చంద్రబాబుకి ఎప్పుడు ఉంటుంది అన్నారు.కూటమి ప్రభుత్వంపై ఎంత విష ప్రచారం చేసినా అవి మాకు దీవెనలుగా వస్తాయని చమత్కరించారు. పట్టభద్రుల ఓటర్ నమోదు చేసే విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన మాటలను ఎవరో అసూయతో వాయిస్ రికార్డు చేసి బయటకు విడుదల చేయడం సరికాదని మంత్రి సుభాష్ అన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన సలహాలు సూచనలు చిత్తశుద్ధితో అమలు చేసేందుకు నిరంతరం కృషి చేస్తూనే, అయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశించిన మేరకు పనిచేస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వ ఆశీస్సులు, రాష్ట్ర ప్రజల దీవెనలు ఉన్నంతకాలం శక్తి వంచన లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి పాలన సాగిస్తానన్నారు. ఎలాంటి రాజకీయం అనుభవం లేని నాకు రాష్ట్ర మంత్రిగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు.

పిల్లి సూర్య ప్రకాష్ పై పరువు నష్టం దావా వేస్తా: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం, నవంబర్ 5 (వార్తాప్రభ) : తనపై నిరాధార ఆరోపణలు చేసి తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన రామచంద్రపురం నియోజవర్గం వైఎస్సార్ సీపీ ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాశ్ పై పరువు నష్టం దావా,సివిల్, క్రిమినల్ కేసులు పెడతానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. రామచంద్రపురంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా గంజాయి బ్యాచ్, రౌడీ బ్యాచ్ అంటూ వ్యక్తిగత దూషణలు చేసిన ప్రకాష్ కి ఇప్పటికే లీగల్ నోటీసులు జారీ చేసామని,చట్టపరంగా కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. తనపై చేసిన నిరాధారమైన నిందలు వేసి కుటుంబ ప్రతిష్టను దెబ్బతీశారన్నారు.ఈ ఆరోపణలకు సంబంధించి వారం రోజుల్లో ఆధారాలు చూపకపోతే చట్టపరంగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని అన్నారు. వారం రోజుల్లో రుజువులు చూపించాలని డిమాండు చేశారు. లేనిపక్షంలో ముందస్తు చర్యలు కెళ్తామన్నారు.రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాను పెంచి పోషించింది వైఎస్సార్సీపీ ప్రభుత్వమని, ముఖ్యంగా యువత పెడదారి పట్టి నేరస్తులుగా మార్చినపాపం వైసీపీ దేనిన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి రౌడీయిజంను పాతాళానికి అణగదొక్కుతున్నాం అన్నారు.తనకు రాజకీయాల కొత్త ఏమో గానీ సమాజ సేవలో ఎప్పుడూ ముందే ఉంటానన్నారు.ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు చేసి తనకు,తమ కుటుంబ ప్రతిష్టకు భంగం కలిగించిన సూర్య ప్రకాష్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు.యువత ప్రవర్తనలపై వారి తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం కనిపెట్టాలన్నారు. రాష్ట్రంలో గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కూటమి ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టి నిరంతరం పర్యవేక్షిస్తుందన్నారు. దీనికోసం సబ్ కమిటీని ప్రభుత్వం నియమించడం జరిగిందన్నారు. విద్యాసంస్థలు, దేవాలయాల దగ్గర బ్రాందీ షాపులు ఏర్పాటు చేస్తే,విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి సుభాష్ వెల్లడించారు. శాంతి భద్రతలు పరిరక్షించే క్రమంలో పార్టీలతో సంబంధం లేకుండా నేరానికి పాల్పడిన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తప్పుచేసి చట్టం నుంచి తప్పించుకోలేరని అన్నారు.

నటి కస్తూరి తెలుగుజాతికి క్షమాపణలు చెప్పాలి

● ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ డిమాండ్

అవనిగడ్డ,నవంబర్ 5 (వార్తాప్రభ) : తమిళ నటి, బీజేపీ నాయకురాలు కస్తూరి తెలుగు జాతికి తక్షణమే క్షమాపణలు చెప్పాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం అవనిగడ్డలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగువారు తమిళనాడులోని అంతఃపుర మహిళలకు సేవ చేయడానికి వచ్చారని కస్తూరి చేసిన వ్యాఖ్యలు తెలుగుజాతికి తీవ్ర అవమానకరం అన్నారు. తమిళనాడును ఏలిన వారు తెలుగువారని తెలిపారు. రాణి మంగమ్మ మధురను పరిపాలించారని, విజయనగర సామ్రాజ్యంలో శ్రీకృష్ణదేవరాయల పాలన కింద నేటి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ ఉండేవన్నారు. ఆయా ప్రాంతాలు తెలుగు ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలు కాబట్టే రాయలవారు రాజభాషగా తెలుగును అమలు చేశారని గుర్తు చేశారు. అనంతరం మధుర, తంజావూరు, పుదుకోట ప్రాంతాలను నాయక రాజులు పరిపాలించి తెలుగును పరిపాలన భాషగా అమలు చేశారని గుర్తు చేశారు. శాతవాహన సామ్రాజ్యం గౌతమీపుత్ర శాతకర్ణి పరిపాలనలోనే ఉందన్నారు. తెలుగువారు తమిళనాడును పరిపాలించారు గాని అక్కడి అంతఃపుర మహిళలకు సేవ చేయడానికి వెళ్ళలేదని నటి కస్తూరి గ్రహించాలన్నారు. చరిత్ర తెలియకుండా మాట్లాడవద్దని సూచించారు. మద్రాసు ప్రెసిడెన్సీలోను తొలి ప్రధానిగా ఒమండూరు రామస్వామి, మద్రాసు సంయుక్త రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా కుమారరాజా, బొబ్బిలి రాజా, మునిస్వామి నాయుడు పరిపాలించారన్నారు. ఏపీ తమిళనాడు విడిపోయే వరకు అత్యధిక కాలం తెలుగువారే పరిపాలించారనే విషయం ఆమెకు తెలియదా అన్నారు. తెలుగు జాతి గురించి ఆమె వ్యాఖ్యలు అత్యంత అవమానకరంగా ఉన్నాయన్నారు. నేటి చెన్నై మహానగరమైన నాటి చెన్నపట్నం నిర్మించింది ఒక తెలుగువాడని తెలుసుకోవాలన్నారు. మద్రాసు నగరంలో స్వాతంత్ర ఉద్యమంలో తెలుగువారైన టంగుటూరి ప్రకాశం పంతులు, కాశీనాధుని నాగేశ్వరరావు, దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రధాన పాత్ర పోషించారనే విషయం తెలుసుకోవాలన్నారు. తెలుగువారు తమిళనాడు ప్రాంత పరిపాలకులుగా ఆ ప్రాంత అభివృద్ధికి దోహదపడితే నేడు ఆమె తెలుగువారిని అవమానకరంగా మాట్లాడిన తీరును ప్రతి తెలుగు వారు ఖండించాలన్నారు. తమిళ నటి, బీజేపీ నాయకురాలు కస్తూరి తక్షణమే తెలుగుజాతికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని బుద్ధప్రసాద్ సందర్భంగా డిమాండ్ చేశారు.

నాగరాజాయతే నమో నమః

● మోపిదేవి క్షేత్రానికి పోటెత్తిన భక్తజనం

మోపిదేవి/అవనిగడ్డ,నవంబర్ 5 (వార్తాప్రభ) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.మంగళవారం నాగులచవితి పండుగ సందర్భంగా చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.తెల్లవారుజామున గం2.30 లకు స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి తొలి పూజ నిర్వహించారు. అనంతరం సాధారణ భక్తులను దర్శనానికి అనుమతించారు. తెల్లవారు జామునుండే భక్తులు తరలివచ్చి స్వామివారికి మ్రొక్కుబడుల లు చెల్లించుకునేందుకు బారులు తీరడంతో ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారాయి.ఆలయ కమీషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద రావు నేతృత్వంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వివిధ ఆధ్యాత్మిక సంఘాల ప్రతినిధులు స్వచ్ఛందంగా సేవలందించారు. క్యూలైన్లలో చిన్నపిల్లలకు పాలు , స్వామివారి ప్రసాదం , త్రాగునీరు అందించి భక్తుల ప్రశంశలందుకున్నారు.ఆలయ కమీషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద రావు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించగా దాదాపు యాభై వేల మందికి పైగా భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.మచిలీపట్నం ఎంపీ వి.బాలశౌరి , మాజీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర, మోపిదేవి వెంకటరమణ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.నాగులచవితి పండుగ స్వామివారికి ప్రీతిపాత్రమైన మంగళవారం రావడంతో సాయంత్రం వరకూ భక్తుల రద్దీ కొనసాగింది.చల్లపల్లి మండలం యార్లగడ్డ లోని పుట్టతీర్థం సహా నియోజకవర్గంలోని నాగదేవత క్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

మొక్కులు తీర్చుకున్న గిరిజన కుటుంబం

విస్సన్నపేట,నవంబర్ 5 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయంలో నాగుల చవితి సందర్భంగా నాగేంద్ర స్వామి పుట్టలో పాలు పోసి గిరిజన కుటుంబం మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఏ కొండూరు మండలం రేపూడి తండాకు చెందిన గిరిజన కుటుంబం ప్రతి సంవత్సరం పుట్టలో పాలు పోయటం ఆనవాయితీగా చేస్తున్నామన్నారు. ఉషోదయ వేళలలో శ్రీ చంద్ర శేఖర స్వామి వారికి శ్రీ పార్వతి దేవి అమ్మవారికి సుప్రభాత సేవ 11 రకాల పండ్లు రసాలతో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించినట్లు నాగ బండి రాఘవేంద్ర కృష్ణ సునీత దంపతులు ప్రసాదాన్ని సమర్పించారని ఆలయ చైర్మన్ వెంపటి శ్రీకృష్ణ జనార్ధన రావు మీడియాకు తెలిపారు.

అర్బన్ డెంటల్ క్లినిక్ వారి ఉచిత మెగా దంత వైద్య శిబిరం..

నూజివీడు,నవంబర్ 5 (వార్తాప్రభ) : నూజివీడు బాపూ నగర్ లోఉన్న ఏలిమ్ స్కూల్ నందు నేషనల్ టూత్ బ్రషింగ్ డే ని పురస్కరించుకొని అర్బన్ డెంటల్ క్లినిక్ డాక్టర్లు అయిన డా రాజేష్, డా. రచన శ్రీ మరియు డా. స్ఫూర్తి గార్ల ఆధ్వర్యంలో అక్కడ ఉపాధ్యాయులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు చేసి ఉచితముగా పేస్టులు, బ్రెష్ లు అందచేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి పలువురు పాల్గొన్నారు

నూజివీడు క్యాంపస్ లో యువ తరంగ్ కార్యక్రమం

నూజివీడు,నవంబర్ 5 (వార్తాప్రభ) : రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం నూజివీడు క్యాంపస్ లో 05/11/24 న యువ తరంగ్ కార్యక్రమం పేరిట సంగీతం, నృత్యం , నాటకం , సాహిత్యం మరియు లలితకళలు అనే ఐదు విభాగాల నుంచి 25 అంశాలలో పోటీలు నిర్వహించారు. విశ్వవిద్యాలయం పరిధి లో గల నాలుగు క్యాంపస్ ల విద్యార్థిని విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా శోభాయమానంగా ఈ పోటీలలో పాల్గొని తమ తమ సత్తా చాటారు. మ్యూజిక్, డ్యాన్స్, థియేటర్ (కల్చరల్స్) విభాగాల నూజివీడు 7 స్థానాలలో శ్రీకాకుళం 4, rkv 2 స్థానంలో విజయం సాధించాయి.ఫైన్ ఆర్ట్స్ విభాగంలో శ్రీకాకుళం 2, ఒంగోలు2, rkvally1, లిటరేచర్ విభాగం లో ఒంగోలు2, rkvally2, నూజివీడు1 స్థానాలలో సత్తా చాటారు. (ఓవరాల్ గా నూజివీడు 8 , శ్రీకాకుళం 6, rkvally5, ఒంగోలు 4 స్థానాల్లో అర్హత సాధించాయి.) ప్రతి విభాగంలో ఉత్తమ ప్రదర్శనను Dec 26 to 30 వరకు కాంచీపురం లో జరిగబోయే సౌత్ జోన్ పోటీలకు ఓవరాల్ RGUKT టీం గా పాల్గొనబోతున్నారు.నూజివీడు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ అమరేంద్ర కుమార్, AO లక్ష్మణ రావు పాల్గొన్న విద్యార్థులకు, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ అధ్యాపకులకు ప్రశంసలు తెలిపారు. డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న కళా నైపుణ్యాలను వెలికి తీసి , ప్రోత్సహించే ఉద్దేశ్యంతో భవిష్యత్తులో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు చేపడతామని తెలియజేసారు.

బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో డా॥ కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

గుడివాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) : నవంబర్ 2 నుండి 4వరకు నర్సారావు పేట, పల్నాడు జిల్లా మున్సిపల్ హైస్కూల్ లో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ అండర్ -14 బాస్కెట్ బాల్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టుకి సిల్వర్ మెడల్ సాధించుటకు డా॥ కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థిని అక్కినేని ధృతి ఈ టీమ్ విజయానికి చాలా కృషి చేసి.. రెండవ స్థానం సాధించిందని ప్రిన్సిపాల్ పి. లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఇంతటి ఘనమైన ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థిని మరియు కోచ్ మడక సత్యఅన్వేష్ లను పాఠశాల ఆవరణలో జరిగిన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి మరియు ప్రశాంతి లు అభినందించారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పర్వదిన వేడుకలు

● గుడివాడ పట్టణం.. పరిసర ప్రాంతాల్లో పుట్టలో పాలు పోసేందుకు.. పోటెత్తిన భక్తులు.

గుడివాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) : స్థానిక స్టేషన్ రోడ్ లోని తాసిల్దార్ కార్యాలయం వద్ద గల శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో నాగుల చవితి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము మూడు గంటల నుండే స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. పుట్టలో పాలు పోసి.. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి దీప పూజలు నిర్వహిస్తూ భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిగా వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా.. ప్రత్యేక ఏర్పాట్లు చేసామని దేవస్థాన కన్వీనర్ గిరిజ మీడియాకు తెలియజేశారు.

ఎల్.సి. ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం..

గుడివాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) : మంగళవారం ఉదయం ఎల్ సి ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో ఉపదృష్ట్ ఫౌండేషన్ ఆర్.సి. రాంబాబు ఆర్థిక సహకారంతో చిన ఎరుకుపాడు గ్రామము లో వెటర్నరీ క్యాంప్ (ఉచిత పశు వైద్య శిబిరం) నిర్వహించారు. ఈ కార్యక్రమములో సుమారు 75 పశువులకు గర్భకోశం వైదుల నివారణ, నట్టల నివారణ, చూడు నిర్ధారణ పరీక్షలు మరియు ఇతర సాధారణ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు మరియు మినరల్ మిక్చర్ ను అందజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, సెక్రటరీ అన్నె నవీన్, ఆర్ సి ఉపదృష్ట రాంబాబు, ఎం. వీర శేఖర్, పామర్తి కేశవరావు, కృష్ణా రాజు తదితరులు పాల్గొన్నారు.

పండ్ల మొక్కలను నాటిన క్లబ్ సభ్యులు.. : సోమవారం ఉదయం ఎల్.సి ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో ఉపదృష్ట్ ఫౌండేషన్, ఆర్.సి. రాంబాబు సహకారంతో స్లేటర్ పేట ఎలిమెంటరీ స్కూల్లో మామిడి, నిమ్మ, బత్తయి, జామ మరియు సపోటా వగైరా 20 పండ్ల మొక్కలను క్లబ్ సభ్యుల చేతుల మీదుగా నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, సెక్రటరీ అన్నె నవీన్, ఆర్.సి. యు. రాంబాబు, సనక సుబ్బారావు, ఎం. వీరశేఖర్ మరియు పామర్తి కేశవరావు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లబ్ధిదారులు తమ ఇళ్లను మార్చి లోపల పూర్తి చేయాలి : ఏ.ఈ. రత్నశ్రీ

గుడివాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) : మంగళవారం ఉదయం గుడివాడ డివిజన్ హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి గుమ్మడి రత్నశ్రీ గారు మండలం పరిధిలోని రామన్నపూడి హౌసింగ్ లేఔట్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. "మన ఇల్లు – మన గౌరవం" కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణ లబ్ధిదారులు తమ ఇళ్లను 31 మార్చి 2025 లోపల పూర్తి చేయాలని ఆమె సూచించారు. అలాగే లేఔట్ లో గల మౌలిక వసతులను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ లైన్ డిపార్ట్మెంట్స్ వారికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని లబ్ధిదారులకు ఈ విషయాన్ని గమనించి తమ ఇళ్ళను త్వరితగతిని పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ సబ్ డివిజన్ హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ. యం.రామోజీ నాయక్ గారు హౌసింగ్ క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీవిత కాలం ఫించన్లు అందించేందుకు రాజా ముందుకు రావడం అభినందనీయం..

● కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు నెరుసు..

గుడివాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) : పేద కళారులను అదుకునేందుకు జీవితకాలం ఒక కళాకారుడికి ఫించను అందించేందుకు ముందుకు వచ్చిన కొలుసు రాజా (పల్లెబాట) గొప్ప వ్యక్తితం కల్గిన వ్యక్తిని పట్టణ కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు నెరుసు చింతయ్య అన్నారు. మంగళవారం స్థానిక నీలామహాల్ రోడ్డులోని కళాకారుల సంఘం కార్యాలయంలో నెలవారీ కళాకారుల ఫించన్లులను కొలుసు రాజా చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు నెరుసు చింతయ్య మాట్లాడుతూ మంచి మనసున్న వ్యక్తి రాజా అన్నారు. గుడివాడ లో ఏవరికైన అన్యాయం జరిగితే ముందుండి న్యాయం చేసే వరకు పోరాడే వ్యక్తి నేడు కళాకారులకు తన వంతు సహయంగా ఒక వ్యక్తికి జీవితకాలం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం రాజాను కళాకారులు దుశ్శాల్వ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు స్వామిదాసు, సంఘ అధ్యక్షుడు కొడాలి రాజా, కార్యదర్శి గాజులపల్లి కొండయ్య, సభ్యులు కోటేశ్వరి, బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నిమ్మలతో భేటీ అయిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

విజయవాడ,నవంబర్ 5 (వార్తాప్రభ) : సెక్రటరియేట్ లోని మినిస్టర్స్ ఛాంబర్ లో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు ని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో సాగునీరు లేక రైతాంగం వర్షాల పైనే ఆధారపడుతూ ఇబ్బందులు పడుచున్నారని, వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి అయిన వెంటనే నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు వెలుగొండ జలాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా కంభం చెరువును అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని, చెరువుల పూడికతీతలకు నిధులు మంజూరు చేయాలని, గిద్దలూరు పట్టణంలో ప్రధాన సమస్య అయిన సగిలేరు వాగు పూడికతీత, మరమ్మత్తులు మరియు నియోజకవర్గంలో శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి కృషి చేయాలని వారికీ విన్నపించారు. వారితో పాటు వై. పాలెం ఇంచార్జ్ గూడూరి ఏరిక్సన్ బాబు ఉన్నారు.

విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమే : సింధూర అమరానేని

వీరులపాడు,నవంబర్ 5 (వార్తాప్రభ) : పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పబ్లిక్ పాఠశాల విద్యార్థి మాధవ మోక్షిత్ గుప్తా రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అడపా నాగ సూర్య వచ్చి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సింధూర అమరనేని మోక్షిత్వానికి పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింధూర మాట్లాడుతూ.. విద్యార్థి సమగ్ర అభివృద్ధికి చదువుతోపాటు ఆటలు కూడా చాలా అవసరమైనవి అని అన్నారు. ఈ సందర్భంగా స్కేటింగ్ శిక్షకులు చందు ని పాఠశాల యాజమాన్యం, పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం, అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య విభాగాధిపతి విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవంబర్ 10న మందకృష్ణ మాదిగ రాక

వీరులపాడు,నవంబర్ 5 (వార్తాప్రభ) : కొంతాలపల్లి గ్రామానికి నవంబర్ 10 ఆదివారం ఏం.ఆర్.పి.ఎస్. ఆధ్వర్యంలో మహనీయులైనటువంటి జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ల విగ్రహాల ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా మహాజనుల నేత మందకృష్ణమాదిగ విచ్చేయుచున్నారని మహాజన సోషలిస్టు పార్టీఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మంద పిచ్చయ్య మాదిగ తెలిపారు. సోమవారం రాత్రి మండలంలో వెల్లంకి దాచవరం గ్రామాలు పర్యటించి, గ్రామ కమిటీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ నవంబర్ 10 ఆదివారం కొణతాలపల్లి లో జరిగే కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలని మన నేతకు ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నుంద్రు రమేష్ మాదిగ, కనకపుడి రాజా మాదిగ, నంద్రు నాగేశ్వరరావు మాదిగ, ముట్కూరు కోటేశ్వరరావు మాదిగ, పల్లె కంటి చక్రవర్తి మాదిగ, గద్దల మల్లేశ్వరరావు మాదిగ, గద్దల కోటి మాదిగ, గద్దల ఆదా మాదిగ, మరియు గ్రామాల కమిటీ సభ్యులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పేట్టబద్రులుఅందరూ ఓటరుగా నమోదు చేసుకోండి

● జనసేన సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి పిలుపు

కంచికచర్ల,నవంబర్ 5 (వార్తాప్రభ) : జనసేన రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కంచికచర్ల మండల పరిధిలోని కంచికచర్ల పట్టణ నెహ్రూ సెంటర్ నందు పెద్ద ఎత్తున ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని జనసేన నాయకులతో కలిసి నందిగామ నియోజకవర్గం జనసేన కన్వీనర్ తమ్మలపల్లి రమాదేవి చేపట్టారు జనసేన పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన శిబిరం నందు ఎమ్మెల్సీ పట్టా బద్రుల ఓట్లను నమోదు చేశారు. ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గ జనసేన కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధం లాంటిదని డిగ్రీ పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని గత ఎన్నికల్లో మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నట్లే నేడు కూడా ఎన్డీఏ కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అయినా ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు తమ అమూల్యమైన ఓట్లు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని పట్టా బద్రులకు తంబళ్లపల్లి తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాయిని సతీశే తోట ఓంకార్ దేవి రెడ్డి శ్రీనివాసరావు ఖమ్మంపాటి రమాదేవి తిరుమలరావు ముత్యాల రోజారమణి బండారుపల్లి సత్యనారాయణ పసుపులేటి గోపి దేవేంద్ర కొమ్మ నరేష్ బత్తుల కృష్ణ, నరసింహారావు వేణు నాగలక్ష్మి పద్మారావు నగరికంటి ప్రభాకర్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు అందుకున్న బి యస్ నారాయణరెడ్డి

గిద్దలూరు,నవంబర్ 5 (వార్తాప్రభ) : గత 30 సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకునికి ఆదివారం రాత్రి విజయవాడలోని గాంధీ నగర్ లో ఉన్న అనంతరాయ గ్రంథాలయం నందు తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ యూవీ రత్నం దక్షిణ భారతదేశంలో స్వచ్ఛందంగా సేవ చేసేటువంటి కళాకారులు మరియు సామాజిక కార్యకర్తలను అందరిని అవార్డ్స్ తో సత్కరించారు. ఇందులో భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు కి మాజీ మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం పేరు మీద లైఫ్ టైం అచీవ్ మెంట్ తో నిన్నటి రోజు ప్రశంసా పత్రం మెమెంటో గజమాలతో ఘనంగా సత్కరించారు అనంతరం సంస్థ వ్యవస్థాపకులు మాట్లాడుతూ అనాధ శవాలకు అంత్యక్రియలు పేద పిల్లలకు ప్రజల యొక్క ఆర్థిక సహాయంతో విద్యకు తోడ్పాటు అందించడం ప్రకృతి బాగు కోసం చెట్టు నాటడం తదితర సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నటువంటి వ్యక్తికి మా చేతుల మీదుగా సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. బి యస్ నారాయణ రెడ్డి సంఘ సేవకులు మాట్లాడుతూ నన్ను గుర్తించి అబ్దుల్ కలాం పేరుమీద అవార్డుతో సత్కరించినందుకు యు వి రత్నం కు ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు అవార్డు వచ్చినందుకు స్నేహితులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ధన్యవాదాలు నారాయణరెడ్డి కి తెలిపారు

పేట్టభద్రుల ఓటు నమోదు గడువు నేటితో ముగియనుంది

● త్వరపడి నమోదు చేయించుకోండి -తహసిల్దార్ జి.బాలకృష్ణరెడ్డి

మైలవరం,నవంబర్ 5 (వార్తాప్రభ) : పట్టభద్రుల ఓటు నమోదు గడువు నేటితో ముగియనుందని స్థానిక తహసీల్దార్ జి.బాలకృష్ణ రెడ్డి మంగళ వారం ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం తరపున ప్రాతినిద్యం వహిస్తున్న కె.యస్.లక్ష్మణ రావు ది:29.03.2025 తేదిన పదవీ విరమణ చేయనున్నారని తెలియజేశారు.భారత ఎన్నికల సంఘం వారు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గా నికి పాత ఓటర్ల జాబితా స్థానంలో పూర్తి గా క్రొత్తగా ఓటర్లజాబితా తయారు చేయుటకు నవంబర్ 1, 2024 తేదీని అర్హత తేదిగా నిర్ణయించరన్నారు. అర్హత కలిగిన వారు కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గపు ఓటరుగా నమోదు చేసుకోవలసినదిగా కోరారు. ఓటు నమోదు చేసుకునే పట్టభద్రులు భారత పౌరులై ఉండాలని,సదరు అర్హత తేది 01.11.2024 నాటికి కనీసం 3 సంవత్సరాలు పూర్వమే అనగా ది 01.11.2021 తేది కంటే ముందుగానే పట్ట బద్రులుగా ఉత్తీర్ణత లేదా తత్సమా న విద్యార్హత సాదించి ఉండాలని సూచించారు.అలాగే నియోజకవర్గపు పరిధిలో సాధారణ నివాసి అయి ఉండా లన్నారు.కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గపు ఓటరుగా నమోదు కోసం ఫారం-18 తో పాటు వారి విద్యా అర్హత పత్రాలు యొక్క నకలు కాపీలను గెజిటెడ్ అధికారి వారితో సంతకం చేయించి తహశీల్దారు, మైలవరం కార్యాలయంలో దాఖలు పర్చవచ్చని లేదా ఆన్లైన్ ద్వారా http://www.ceoandhra.nic.in లింక్ ను ఉపయోగించి కూడా ఫారం-18 ను ఈ నెల 6వ తేదీలోగా దాఖలు చేయాలని తెలియజేశారు. ఇప్పటికీ ఫారం-18 దాఖలుచేయని అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశమును వినియోగించుకుని ఫారం- 18 ను చివరి రోజైన ది 06.11.2024 లోగా దాఖలు చేసుకోనవలసినదిగా తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు

విస్సన్నపేట,నవంబర్ 5 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని నరసాపురం రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుడ్డయ్య) ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు పక్షపాతి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామీణ ప్రాంతాల్లో సైతం అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం రైతన్నలకు గొప్ప వరమనారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారపోగు నాగమణి మండల వ్యవసాయ అధికారిణి రాజ్యలక్ష్మి, జి శ్రీనివాస్ రెడ్డి విఆర్ఓ కాంతారావు వ్యవసాయ సహాయకరాలు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

కోడూరు, నవంబర్ 5 (వార్తాప్రభ) : మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. మంగళవారం కోడూరు ఇండోర్ స్టేడియం వద్ద కోడూరు,నాగాయలంక మండలాల మత్స్యకారులకి 239 ఐస్ బాక్స్ ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ,మాజీ రాజ్య సభ సభ్యులు కనక మెడల రవీంద్ర విచ్చేసారు. ఈసందర్భంగా రూ. 1,23,085/ ONGC&CSR ఫండ్స్ తో కోడూరు మండలం 107 మందికి, నాగాయలంక మండలంలో 132 మంది లబ్దిదారులు ఐస్ బాక్స్ లు పంపిణీ చేశారు. స్థానిక అధికారులు, కూటమి నాయకులు,మత్స్యకారులు పాల్గొన్నారు.

లింగారెడ్డి పాలెం గ్రామంలో ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కేంద్రం ఏర్పాటు

కోడూరు, నవంబర్ 5 (వార్తాప్రభ) : లింగారెడ్డి పాలెం గ్రామ ప్రధాన సెంటర్లో టీడీపీ, నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఎమ్మెల్సీ ఓట్ల నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ పట్టభద్రుల ఉజ్వల భవిష్యత్తు కొరకు కూటమి సమర్థ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శాసన మండలికి ఎంపిక కావాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. లింగారెడ్డి పాలెం గ్రామంలో పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పంచాయతీ సర్పంచ్ కడవకల్లు నాంచారయ్య, కంచర్లపల్లి వెంకట నాంచారయ్య, నిడదవోలు వెంకటేశ్వరరావు, కడవకల్లు శేషయ్య, కడవ కొల్లు నాంచారయ్య, కడవకొల్లు స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా బజార్ల ఏర్పాటుకి ఎంపి కేశినేని శివనాథ్ సహకారం

విజయవాడ పశ్చిమ,నవంబర్ 5 (వార్తాప్రభ) : అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలో ఏర్పాటు చేయబోయే డ్వాక్రా బజార్ కి తన సహకారం అందిస్తానని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గ్రామీణ డ్వాక్రా స్టేట్ కమిటీ అధ్యక్షురాలు కోట దేవికి దేవి ఎంపి కేశినేని శివనాథ్ ను కలిశారు. డ్వాక్రా బజార్ల ఏర్పాటుకి సహకారం అందించాల్సిందిగా కోరారు. తాము తయారు చేసిన పిండివంటలు, పచ్చళ్లు చూపించారు. డ్వాక్రా మహిళలు చేసే ప్రొడక్ట్స్ కి మార్కెటింగ్, బ్రాండింగ్ కి సంబంధించి పలు సూచనలు, సలహాలు అందించారు. స్కిల్ డెవలప్ మెంట్ సంస్థ ద్వారా శిక్షణ ఇప్పిస్తామని ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, డ్వాక్రా సంఘం సభ్యులు సాయి చౌదరి, సి.హెచ్. ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, విజయవాడ

I.P. No. 8/2024

తమ్మిన రాజేష్ ... పిటిషనరు

వర్సెస్

గంధం సంఘమమ్మ & ఇతరులు ... రెస్పాండెంట్లు

టు

R-3 : శ్రీ గోగులపాటి శ్రీనివాసు, ఎ.ఆర్. చికెన్ పై అంతస్తు, నెహ్రూ బొమ్మ సెంటర్, కె.టి. రోడ్డు, విజయవాడ - 1. ... (2వ ప్రతివాది)

R-4 : శ్రీ మట్టా గోపి, 9-61-14, గులాబ్ మొహిద్దీన్ వీధి, ఇస్లాంపేట, విజయవాడ - 1 ... (4వ ప్రతివాది)

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా పై ఐ.పి. 8/2024 పిటిషన్‌ను దాఖలు చేసిన పిటిషనరుని ఇన్సాల్వెంటుగా తీర్పు యివ్వమని కోరుతూ దాఖలు చేయగా పై తెలిపిన 2 & 4 ప్రతివాదుల నోటీసు నిమిత్తం శ్రీ కోర్టు వారు వాయిదాను తే. 12-11-2024 దికి వేసినారు. కావున మీకు యెటువంటి అభ్యంతరములున్ననూ ఆ రోజు వుదయం గం. 10-30 ని.లకు శ్రీ కోర్టు వారి యెదుట స్వయముగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై తెలుపుకొనగలరని, లేనిచో మీ పరోక్షముగా వాదనలు విని శ్రీ కోర్టు వారు తీర్పు యివ్వబడునని తెలుపడమైనది.

ఇట్లు

వేముల హజరత్తయ్య గుప్తా

పి. రవికుమార్

పిటిషనరు తరపు లాయర్లు

గాంధీనగర్, విజయవాడ.

సెల్. 9848122767

5-11-2024

మహారాజశ్రీ VIIవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, విజయవాడ కోర్టులో

I.A. No. 760/2024

In

O.S. No. 281/2021

Pedarla Vijaya Lakshmi And Others ... Petitioners/Plaintiffs

And

1). Raparla Venkateswara Rao (Died)
2). Raparla Satyanarayana
3). Kodali Sesha Ratnam
And Others
... Respondents/Defendants

R-3 : Kodali Sesha Ratnam, W/o. Late Dasaradha Ramaiah, R/o. Near Ganganamma Temple, Old Kavuluru, G.Konduru Mandal, Krishna District.

యీ నెంబరు పిటిషన్‌ను ప్రిలిమనరి డిక్రీ అమలు నిమిత్తము దాఖలు చేసి యున్నారు. సదరు పిటిషన్‌లో 3rd రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం ది. 11/11/2024వ తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదాకు పై కోర్టు వారి యెదుట ఉదయం గం. 10-30 ని.లకు హాజరై ఆక్షపణలు తెలియజేసుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా తేది : 11/11/2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

ఇట్లు

Nuthakki Uday Kumar

Advocate for Petitioners

Vijayawada.

5-11-2024

మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సివల్ (జూనియర్ డివిజన్) సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 293 of 2023

స్వాతి షాలెం రాజ్ ... వాది

Vs

బూదూరు మహేశ్వరి ... ప్రతివాది

To

బూదూరు మహేశ్వరి, భర్త : వెంకటేశ్వర్లు, S.C. కాలనీ, గొల్లలమూలపు గ్రామము, కొండూరు గ్రామ పంచాయితీ, తడ మండల్, తిరుపతి జిల్లా.

Sir,

యీ దావాలోని ప్రతివాది మీద దావాలో ఉదహరించిన బాకీ వసూలు నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేయగా, దావా నోటీసు నిమిత్తం ది. 29-11-2024వ తేదీకి వాయిదా వేసినారు. సదరు ప్రతివాదికి ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా రోజు, పై కోర్టులో ఉదయం గం. 10-30 ని.లకు హాజరయి తెలుపుకోవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు

పి. శేషమోహన్

వాది తరుపున అడ్వకేటు

గవర్నర్‌పేట, విజయవాడ

5-11-2024

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188